జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 197 విశాఖపట్నం | శనివారం 18 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మోదీతో జగన్ భేటీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. పార్లమెంటు ఆవరణలోని ప్రధాని కార్యాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానితో చర్చించారు. సీఎం జగన్‌కు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయంలో ఎంపీలతో సీఎం జగన్ సమావేశమయ్యారు. మేరకు విజ్ఞాపన పత్రం అందించారు సీఎం జగన్.



**ప్రధానితో సీఎం జగన్ ప్రస్తావించిన అంశాలు ఇవే:**

రాష్ట్ర విభజన జరిగి 9 సంవత్సరాలు కావొస్తోంది. ఇప్పటివరకూ రాష్ట్రానికి నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదు. వీటిపై వెంటనే దృష్టిసారించమని కోరుతున్నాను.

గతంలో నేను ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్రం ఆర్థికశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించింది. కీలక అంశాలన్నీ ఇంకా పెండింగులోనే ఉన్నాయన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయి. రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ చేస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు. ఈ ప్రభుత్వం తప్పు లేకపోయినప్పటికీ నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021-22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో జోక్యంచేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణాన్ని సాగిస్తోంది. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రం ప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానానుంచి రూ.2600.74 కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. గడచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

# కొనసాగుతోన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ...

అమరావతి : ఎపిలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి ఆధిక్యంలో ఉంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఆరు రౌండ్లు పూర్తయ్యేసరికి టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ముందంజలో ఉన్నారు. సమీప ప్రత్యర్థి, వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌పై ఆయన 23,278 ఓట్ల భారీ ఆధిక్యంలో కొనసాగుతున్నారు.



**ఇప్పటివరకు ఇలా...**

ఇప్పటివరకు టిడిపి అభ్యర్థికి 69,910,, వైసిపి అభ్యర్థికి 46,632, పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభకు 30,116, బిజెపి అభ్యర్థి పీవీఎన్ మాధవ్‌కు 7,112 ఓట్లు వచ్చాయి. మొత్తం 8 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగాల్సి ఉండగా.. ఇప్పటికి ఆరు రౌండ్లు పూర్తయ్యాయి. మరో రెండు రౌండ్లు ఇంకా లెక్కించాల్సి ఉంది.

**తూర్పు రాయలసీమలో....**

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టిడిపి ముందంజలో ఉంది. అక్కడ 3 రౌండ్లు పూర్తయ్యేసరికి టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 9,558 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మూడు రౌండ్లలో శ్రీకాంత్‌కు 49,173 ఓట్లు రాగా.. వైసిపి అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి 39,615 ఓట్లుపడ్డాయి. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు రౌండ్లు పూర్తయ్యేసరికి వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి 1,943 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మూడు రౌండ్లలో రవీంద్రరెడ్డికి 28,872 ఓట్లు రాగా.. తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి 26,929 ఓట్లు పడ్డాయి.

**రెండు చోట్ల వైసిపి గెలుపు..**

అనంతపురం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి బలపరిచి అభ్యర్థి రామచంద్రారెడ్డి 169 ఓట్లతో గెలిచారు. మూడో ప్రాధాన్యతా ఓటుతో ఆయన గెలిచినట్లు ఎన్నికల అధికారి కేతన్‌గార్గ్ ప్రకటించారు. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లెక్కింపు కూడా పూర్తయింది. అక్కడ వైసిపి మద్దతు తెలిపిన అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి సుమారు 2 వేల ఆధిక్యంతో గెలుపొందారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం

న్యూఢిల్లీ: ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ మద్యం విధానం కేసు కీలక మలుపు తిరుగుతోంది. ఈ కేసులో అరెస్టయిన మనీష్ సిసోడియా ను రౌస్ అవెన్యూ కోర్టు ముందు శుక్రవారంనాడు హాజరుపరిచారు. ఈ కేసులో కొత్త విషయాలు వెలుగు చూసాయని, ఆయన కస్టడీని మరో 7 రోజులు పొడిగించాలని ఈడీ కోరింది. ఇరువైపు వాదనలు విన్న కోర్టు ఐదు రోజులపాటు సిసోడియా కస్టడీని పొడిగించింది. సిసోడియా ఈమెయిల్స్, మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్ విశ్లేషణకు పంపామని, సిసోడియా కస్టడీలో కీలక సమాచారం వెలుగుచూస్తోందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. ఎక్సైజ్ పాలసీ కేసులో ఫిర్యాదు రిసీవ్ అయిన జూలై 22వ తేదీన సిసోడియా తన మొబైల్ ఫోన్ మార్చారని, ఆ ఫోనుతో సిసోడియా ఏమి చేశారనేది తాము వెల్లడించలేమని తెలిపింది.

# గాంధీ విగ్రహం వద్ద సోనియా, రాహుల్ బైఠాయింపు

న్యూఢిల్లీ : పార్లమెంటులో శుక్రవారం కూడా అదేసీన్ రిపీటైంది. రాహుల్ క్షమాపణలు చెప్పాలంటూ, అదానీ కుంభకోణంపై జెపిసితో దర్యాప్తు చేయించాలన్న అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. మార్చి 13 నుండి రెండవ బడ్జెట్ సమావవేశాలు ప్రారంభమైన్పటి నుండి ఇదే గందరగోళం కొనసాగుతోంది. లోక్‌సభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకువెళ్లారు. సభలో రాహుల్‌గాంధీని మాట్లాడేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణను డిమాండ్ చేశారు. అయితే రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి సభ్యులు కూడా నినాదాలు చేపట్టారు. సభ సజావుగా జరిగేలా చూడాలని, సభ్యులందరికీ మాట్లాడేందుకు అవకాశమిస్తానని స్పీకర్ ఓం బిర్లా కోరినప్పటికీ .. సభలో 20 నిమిషాల పాటు గందరగోళం కొనసాగింది. దీంతో సభను వాయిదా వేశారు. తిరిగి మార్చి 20న లోక్‌సభ సమావేశం కానుంది. రాజ్యసభనూ చైర్మన్ సోమవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు వాయిదా పడటంతో పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. గాంధీ విగ్రహం వద్ద సోనియా, రాహుల్ గాంధీలతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు బైఠాయించారు. అదానీ కుంభకోణంపై జెపిసి వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# ఏప్రిల్ 4నుండి ఒంటిపూట బడులు

అమరావతి: ఒకవైపు వైరల్ ఫీవర్లు.. మరోవైపు పెరిగిపోతున్న కరోనా కేసులు.. ఇలాంటి తరుణంలో దగ్గు, జ్వరం, జలుబు లాంటి లక్షణాలు ఉన్న పిల్లలను స్కూళ్లకు పంపకూడదని చెబుతోంది పాఠశాల విద్యాశాఖ. అయితే ఇప్పటివరకు మాత్రం ఏపీలో ఒంటిపూట బడులు ఎప్పటి నుంచి మొదలు కానున్నాయన్న దానిపై మాత్రం ఎలాంటి క్లారిటీ రాలేదు. గతేడాది విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారంభమైన నేపథ్యంలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఒంటిపూట బడులను మొదలుపెట్టారు. అయితే ఈసారి సరైన సమయానికి తరగతులు ప్రారంభించినప్పటికీ.. ఒంటిపూట బడులపై ఏపీ విద్యాశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అటు ఇప్పటికే మార్చి 15 నుంచి తెలంగాణలో ఒంటిపూట బడులు మొదలైపోయాయి. ఇదిలా ఉంటే.. గతేడాది మాదిరిగానే.. ఏప్రిల్ 4 నుంచే ఏపీలో ఒంటిపూట బడులను ప్రారంభించాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై మరికొద్ది రోజుల్లోనే అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యే ఛాన్స్ ఉంది.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో అక్రమాలపై

# ఈసీ కి చంద్రబాబు లేఖ

అమరావతి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో అక్రమాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి టిడిపి అధినేత చంద్రబాబు లేఖ రాశారు. దీనికి సంబంధించి శుక్రవారం ప్రెస్ నోట్ విడుదలయ్యింది. కౌంటింగ్ సెంటర్స్ లో భద్రతను పెంచడంతోపాటు... నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని లేఖలో చంద్రబాబు కోరారు. అనంతపురం కౌంటింగ్ సెంటర్ లో వైసిపి రౌడీల చొరబాటు ఘటనను లేఖలో ప్రస్తావించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అధికార వైసిపి అక్రమాలు, ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసిపి మూకలు అక్రమ పద్ధతుల ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అనంతపురంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్‌ల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు ప్రయత్నించారని అన్నారు. నిన్న రాత్రి 10.30 గంటల సమయంలో వైసిపి గూండాలు ఎలాంటి పాసులు లేకుండా అక్రమంగా కౌంటింగ్ సెంటర్ లోకి వెళ్లి అలజడి సఅష్టించారని లేఖలో ఫిర్యాదు చేశారు. టిడిపి కౌంటింగ్ ఏజెంట్లపై దాడి చేసి కౌంటింగ్ స్టేషన్‌లో గందరగోళం సఅష్టించారని అన్నారు. పోలీసులు రౌడీలను అరెస్టు చేయకుండా టిడిపికి చెందిన కౌంటింగ్ ఏజెంట్ ధనంజయరెడ్డిని అరెస్టు చేశారని తెలిపారు. ఓటమి నుంచి బయటపడడానికి వైసిపి నేతలు కౌంటింగ్ స్టేషన్‌పై దాడికి పాల్పడ్డారని తెలుస్తోందన్నారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు ఇలాంటి అక్రమాలు వైసిపి గూండాలకు అలవాటుగా మారాయని విమర్శించారు. అధికార వైసిపి ఒత్తిడి కారణంగా ఎన్నికల సిబ్బంది చట్ట ప్రకారం విధులు నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు లేఖలో తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లో తక్షణమే భద్రతను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల పరిశీలకులు కౌంటింగ్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చూడాలన్నారు. టిడిపి కౌంటింగ్ ఏజెంట్ ధనంజయరెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేసి....కౌంటింగ్ హాల్ లో రభస సఅష్టించిన దోషులను అరెస్టు చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.



పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

SC ల మతస్వేచ్ఛకు మద్దతు :

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

ఆలోచించండి!
2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పత్తి BC 41%, SC 20%, ST 9%, OC 30%
ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కొరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా, MLC గా ఉండాలని సమర్థిస్తుంది

ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలకు మద్దతిస్తే సభ్యులుగా చేరండి

రిజర్వేషన్ సిస్టమ్ వలన బాధ పడుతున్న OC/FC లను ABCD లుగా విభజించాలి

ఆంధ్రప్రదేశ్ జనాభా లో 15% ఉన్న కాపులకు 15% రిజర్వేషన్స్ (రిప్రజేంటేషన్స్) ఇవ్వాలి

మండల్ కమీషన్ రిపోర్ట్స్ ను ఆచరించడం

సచార్ కమిటీ రికమెండేషన్స్ ఆచరించడం

సబ్ ప్లాన్ ఫండ్స్ సద్వినియోగం అయ్యేలా చెయ్యడం

కుల జనగణన జరిపించడం

వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి సమర్థిస్తూ బహుజన రాజ్యాధికార ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరుతున్నాం
https://ambedkarrajaneethi.com
http://puleambedkarrajyadhikarasamithi.com/
గూగుల్ షీట్ ద్వారా మెంబర్షిప్ అయ్యేందుకు ఈ క్రింది లింకుని క్లిక్ చేయగలరు
https://docs.google.com/spreadsheets/d/1ds4mrsWIl57IAw4P2paceHjlY9cC3phZ1aLDLovQ1Yc/edit?usp=sharing
బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరికి ఆహ్వానం

శివ భాగ్య రావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

# కిరణ్ కుమార్ రెడ్డి వర్గం ఎవరు...?



తిరుపతి, మార్చి 17, :ఏపీలో బీజేపీని పైకి లేపేందుకు ఆ పార్టీ అగ్రనాయకత్వం నానా తంటాలు పడుతోంది. మొన్నటి వరకు పవన్ కల్యాణ్ వెంట తిరిగిన కమలనాథులు? ఆయన వేరే దిక్కు చూస్తుండటంతో ఇప్పుడు రూట్ మార్చారు. అనూహ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా ఛాన్స్ కొట్టేసిన కిరణ్ కుమార్ రెడ్డిపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఆయన్ను పార్టీలో చేర్చుకుని రెడ్డి యాంగిల్లో నరుక్కు రావాలనే మరో ప్రయోగానికి తెర తీస్తోంది.రాష్ట్ర విభజన తప్పదని తెలిసీ చివరి నిమిషం వరకు సీఎంగా ఉండి? చివర్లో రాజీనామా చేశారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. లాస్ట్ బాల్ ఉంది.. లాస్ట్ బాల్ ఉంది అంటూ సమైక్యవాదులను ఊరించి ఉసూరుమనిపించిన ఘనత కిరణ్ కుమార్ రెడ్డిదే. ఆ తర్వాత సమైక్యాంధ్ర పేరుతో పార్టీ పెట్టి చెప్పు గుర్తుతో అభ్యర్థులను బరిలోకి దింపిన కిరణ్ తాను మాత్రం పోటీ చేయలేదు. కనీసం సొంత నియోజకవవర్గం పీలేరులో సొంత తమ్ముడిని కూడా ఆయన గెలిపించుకోలేకపోయారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా రాష్ట్రం మళ్లీ సమైక్యంగా ఉంటుందని నమ్మించే ప్రయత్నం చేశారు. బెర్లిన్ గోడను కూలగొట్టి తూర్పు, పశ్చిమ జర్మనీలను ఏకం చేశారని చెబుతూ.. ఆ గోడ రాయి ముక్కను తీసుకువచ్చి మరీ చూపించారు.ఆయన చెప్పిందేదీ జరగలేదు. అలాగే ఆయన పార్టీ కూడా ఇప్పుడు లేదు. చెప్పా పెట్టకుండా ఆ పార్టీని మూసేశారు. అన్న మీద ఆశలు వదలుకున్న తమ్ముడు కూడా తమ కుటుంబానికే బద్ధ శత్రువులాంటి చంద్రబాబు దగ్గర చేరిపోయారు. కాంగ్రెస్‌కు బుద్ధిరావాలంటూ చెప్పు గుర్తుతో పార్టీ పెట్టిన కిరణ్ కుమార్ రెడ్డి.. 2018లో తిరిగి అదే కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఆయన చేరడంతో అట్టడుగుకుపోయిన కాంగ్రెస్ లేచి నిలుచుంటుందని ఆ పార్టీలో మిగిలిన వాళ్లు ఆశ పడ్డారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరారనే మాటే కానీ ఏ నాడూ పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంది లేదు. హైదరాబాద్‌లో ఉంటూ నిత్యం గోల్ఫ్ ఆడుకుంటూ కాలం గడుపుతున్న కిరణ్ కుమార్ రెడ్డి? ఇప్పుడు ఏపీ బీజేపీకి అవసరం అయినట్టున్నారు.

ఆయన్ను పార్టీలో చేర్చుకోవడం ద్వారా ఏపీలో బీజేపీ విస్తరణకు ఉపయోగం ఉంటుందనే కోణంలో ఆ పార్టీ ఆలోచన చేస్తోందట. ఏపీలో పార్టీని పైకి లేపేందుకు నానా తంటాలుపడుతున్న కమలనాథులు కొండకు వెంట్రుక వేసినట్టు ? దాదాపు 9 ఏళ్ల నుంచి రాజకీయాలకే దూరంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని నమ్ముకుంటోంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కాపులపై ఫోకస్ పెట్టింది బిజేపీ. ఆ కోణంలో మొదటి అధ్యకుడిగా కన్నా లక్ష్మీనారాయణను, ఆయన తర్వాత ఇప్పుడు సోము వీర్రాజును పెట్టింది. అయినా ఊపు కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ తో పొత్తు పెట్టుకుని పైకి ఎగబాకాలని చూసినా?. అది ఫలించేలా కనిపించకపోవడంతో ఇప్పుడు రెడ్డి యాంగిల్ లో తాజా ప్రయత్నాలు చేస్తోంది.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి చీఫ్ విప్‌గా.. ఇంకోసారి స్పీకర్‌గా.. దాదాపు మూడేళ్లకుపైగా సీఎంగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి అటు ఏపీలోగానీ.. ఇటు తెలంగాణలోగానీ సొంత వర్గమే లేదని అంటారు. వైఎస్ మరణం తర్వాత పెద్ద దిక్కుగా ఉంటారని అధిష్ఠానం సీఎంగా ఎంపిక చేసిన రోశయ్య స్థానంలో అనూహ్యంగా ముఖ్యమంత్రి అయ్యారు కిరణ్. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేకున్నా?. ఏకంగా సీఎం పదవిని ఇచ్చిన సోనియాపట్ల కృతజ్ఞత కూడా లేకుండా కాంగ్రెస్‌పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో వదిలేసి పోయారనే విమర్శలు ఎదుర్కొన్నారు కిరణ్. మరి.. కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా బీజేపీ ఏం ఆశిస్తోందో ఏమో కానీ?. ఆయన ద్వారా ఆ పార్టీ ఏం సాధిస్తోందోనన్న సందేహాలు మాత్రం అన్ని పార్టీల నేతల్లో ఉన్నాయి.

## మామిడి తోటల్లో యాజమాన్య పద్ధతులు


నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మామిడి పంటకు నష్టం వాటిల్లకుండా ఉద్యానవనాలలో శాస్త్రవేత్తలు, ఉద్యావన శాఖాధికారులు తెలిపే సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా ఉద్యావనాల అధికారి పి . వి. ఎస్. రవికుమార్ రైతులకు సూచించారు. వాతావరణ శాఖ జిల్లాలో వర్షాల హెచ్చరిక నేపథ్యంలో శుక్రవారం నూజివీడు మండలం బోర్వంచ గ్రామంలోని మామిడి తోటలను ఉద్యానవన శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించి మామిడి, కూరగాయల సాగు రైతులను పంట నష్టం కాకుండా అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు మామిడి పంట అధిక సాగు చేసే ప్రాంతాలలోని మామిడి తోటలలోని రైతుల వద్దకు వెళ్లి అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అకాల వర్షాల వలన పూత మరియు పిందే దశలలో ఉన్న తోటలకు కొంతవరకు నష్టం జరిగే అవకాశము ఉందని, . తామర పురుగు ఆశించే అవకాశము ఎక్కువ ఉన్నందున హెచ్చరించారు. వీటి నివారణ చర్యగా ఇమిడ క్లోప్రిడ్ 0.5 మిల్లి / లీటర్ నీటికి లేదా పెగాసిస్ 1.25 గ్రాములు / లీటర్ నీటికి లేదా థయోమితాగ్సామ్ 0.2 -1 0.3 గ్రాములు / లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. తేమ అధికముగా ఉండుట వలన మచ్చతెగులు నివారణకు పైన తెలిపిన పురుగు మందులతో పాటు ప్రోపికొనజల్ 1 మిల్లీలీటర్లు లేదా హెక్సాకొనజల్ 2 మిల్లీలీటర్లు, లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ మందులను వారము వ్యవధిలో రెండు సార్లు మార్చి మార్చి పిచికారి చేసుకోవలని, వాడిన మందునే మరియొక సారి పిచికారి చేయరాదని రైతులకు తెలియజేసారు. క్రొత్తగా నాటిన మొక్కలకు 2 - 3 అడుగుల ఎత్తు ఉండే కర్రలను ఊతం ఇవ్వాలని, మొక్క చుట్టూ డబుల్ రింగ్ పద్ధతి ద్వారా పాదులను ఏర్పాటు చేయడం వలన నీటి నిల్వను మొదల్లో నిల్వ లేకుండ గాలితో కూడిన వర్షాల వలన రాలిన మామిడి కాయలను చెట్టు మొదలలలో ఉంచకుండా ఎప్పటికప్పుడు తీసివేసి తోట వెలుపల కాల్చివేయవలెను తద్వారా వాటినుండి వచ్చే చీడపీడలను నివారించవచ్చన్నారు.

# ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు లేనట్టేనా..?

శ్రీకాకుళం, మార్చి 17, :సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కార్యక్రమం ఒకసారి వాయిదా పడింది. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్ష్యల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించుకుంది. గతేడాది డిసెంబర్ 21న వీటిలో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టాలని తొలుత అనుకుంది. అప్పటికి లక్ష్యంలో 39.32 శాతం ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. దీంతో, గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఉగాది నాటికైనా ఇవి పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించింది. ఈ నెల 22న ఉగాది నేపథ్యంలో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఆ మరుసటి రోజు ఎమ్మెల్యే కోటాలో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 25వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. దీంతో, అప్పటివరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఈ నేపథ్యంలో గృహ ప్రవేశాల కార్యక్రమం వాయిదా పడొచ్చన్న చర్చ సాగుతోంది. మరోవైపు ఈ కార్యక్రమంపై ఎక్కడా ఎటువంటి కదలికా కనిపించడం లేదు. లక్ష్యాల పూర్తి, కార్యక్రమం రూపకల్పనపై ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఎటువంటి ఆదేశాలూ రాలేదు. మరో వారం రోజులే మిగిలి ఉండడం, సామూహిక ప్రవేశాలపై అధికార యంత్రాంగాన్ని సంసిద్ధత చేసే పని ఇప్పటి వరకు జరగకపోవడంతో మళ్లీ వాయిదా పడినట్లుగా అంతా భావిస్తున్నారు. నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పిఐ) పథకంలో భాగంగా ప్రభుత్వం 16,60,171 ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో ఐదు లక్షల ఇళ్లను 2022 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. గత డిసెంబర్ 15 నాటికి 1,96,595 ఇళ్లు (39.32 శాతం) మాత్రమే పూర్తయ్యాయి. లక్ష్యం నగం కూడా పూర్తి కాకపోవడంతో గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఉగాది నాటికైనా పూర్తి స్థాయిలో గృహాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మంగళవారం నాటికి 3,07,214 (లక్ష్యంలో 62 శాతం) ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వీటిలో ఇంకా సగం ఇళ్లకు విద్యుత్తు సౌకర్యం, తాగునీటి సౌకర్యం పెండింగ్‌లో ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 33,241 మందితో సామూహిక గృహ ప్రవేశాలు చేయించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 22,032 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వాటిలో సుమారు 11 వేల ఇళ్లకు మాత్రమే విద్యుత్తు సౌకర్యం, సుమారు పది వేల ఇళ్లకు మాత్రమే తాగునీటి సౌకర్యం కల్పించారు.రాష్ట్రంలో పది జిల్లాల్లో 50 శాతంలోపే ఇళ్లు పూర్తయ్యాయి. వాటిలో అనంతపురం, పల్నాడు, వైఎస్ఆర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,814 ఇళ్లకుగానూ రెండు ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1.80 లక్షలు ఏ మాత్రమూ సరిపోకపోవడంతో లబ్ధిదారులు ముందుకు రాలేదు. జిల్లా సమీక్షా సమావేశాల్లో మంత్రులు సైతం ఇంటి నిర్మాణ ఖర్చును పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. నివాస యోగ్యంలేని చోట ఇళ్ల స్థలాలు ఇవ్వడం వంటి కారణాలతో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఇళ్లు నిర్మించకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటామని అధికారులు, గ్రామ/వార్డు వలంటీర్లు ఒత్తిడి చేయడంతో అయిష్టంగా కొందరు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,200 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకోవడం కూడా గృహ నిర్మాణాలు నత్తకడనక సాగడానికి కారణం ఉంది.


## రాష్ట్ర బడ్జెట్ లో నీటి ప్రాజెక్టులకు కేటాయింపులు 5 శాతంలోపే: డాక్టర్ ఎన్. తులసి రెడ్డి



గుంటూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్లో నీటిపారుదల ప్రాజెక్టులకు ఐదు శాతం లోపే కేటాయిస్తూ ఆచరణలో మూడు శాతం లోపే వ్యయం చేస్తున్నారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కాంగ్రెస్ పార్టీ మీడియా విభాగ చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి పేర్కొన్నారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న సమస్యల పై జరిగిన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసినడాక్టర్ ఎన్. తులసి రెడ్డి ప్రసంగిస్తూ వ్యవసాయ ప్రాధాన్యత గల ఆంధ్రప్రదేశ్ ను నేటి ప్రభుత్వము నిర్వీర్యం చేసిందన్నారు. 2004 నుండి 2014 వరకు రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో 15% నుండి 17% వరకు కేటాయించి, పూర్తిగా ఆ నిధులు వినియోగిస్తే నేటి రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ విస్మరించిందన్నారు. 75% నుండి 90% వరకు పూర్తయిన ప్రాజెక్టులు సహితం పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వహణ లోపంతో పులిచింతల, అన్నమయ్య ప్రాజెక్టులు దెబ్బతిన్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ లో 2,75,279 కోట్ల రూపాయలలో కేవలం 11905 కోట్లు మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. నికర జలాలు లేకపోయినప్పటికీ కర్ణాటక రాష్ట్రం తుంగభద్ర పై ఎగువ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తుందని కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి 5300 కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించిందన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని కోరారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ అక్షరాస్యతలో విషయంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో 30వ స్థానంలో ఉందని ఇలాంటి పరిస్థితులలో ఉపాధి కల్పనవ్యవసాయ రంగంలోమాత్రమే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్లను 1952 నుండి పరిశీలిస్తే నీటిపారుదల ప్రాజెక్టులకు అతి తక్కువ శాతం కేటాయింపులు 2019 నుండే జరుగుతున్నాయన్నారు . ఆంధ్రప్రదేశ్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మూలధనం వ్యయం పెరగాలని పోలవరం, వెలిగొండ లాంటి ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కేవలము 3500 కోట్లు కేటాయిస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని తద్వారా ప్రకాశం,నెల్లూరు, కడప జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు ఇవ్వగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విశ్రాంత రిజిస్టార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య, వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, దీక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎడ్లవల్లి కృష్ణ, మానవతా కార్యవర్గ సభ్యులు ప్రసంగించారు.

# దిశ మార్చుకుంటున్న అలలు



కాకినాడ, మార్చి 17, :తూర్పు తీరాన ఉన్న హోప్ ఐలాండ్‌కు భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందా? అంటే అవుననే అంటున్నారు పర్యావరణ వేత్తలు. కాకినాడ సీ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సముద్రంలో తరచూ జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు వల్ల ప్రమాదం పొంచి ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలలు దిశమార్చుకుంటున్నాయని, తీరం కోతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడలో 200 ఏళ్ల క్రితం సహజ సిద్ధంగా హోప్ ఐలాండ్ ఏర్పడింది. గోదావరి నదీపాయల్లో యానాం సమీపంలో ఒక పాయ కలుస్తుంది. మరో పాయ కాకినాడ సమీపంలో ఉన్న కోరంగి మడ అడవుల్లోంచి సముద్రంలోకి వెళుతుంది. ఈ నదీపాయ నుంచి కొట్టుకొచ్చిన మట్టి దిబ్బగా ఏర్పడింది. అలా కాలక్రమంలో కొన్నేళ్లకు ఏర్పడిన దిబ్బే హోప్ ఐలాండ్. సుమారు 2,500 ఎకరాల్లో 16 కిలోమీటర్ల పొడవు, 500 మీటర్ల వెడల్పున ఇది విస్తరించి ఉంది. ఇది కాకినాడ నగరానికి రక్షణ కవచంలా ఉంది. తుపాను, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడుతోంది. ఈ దీవిలో మడ అడవులు ఉండటంతో దీనిని వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.16 కిలోమీటర్ల పొడవు గల ఐలాండ్ దక్షిణ భాగాన సన్నగా మొదలయ్యి, ఉత్తరం వైపు క్రమంగా వెడల్పు పెరుగుతూ వస్తుంది. దీంతో కాకినాడ పోర్టుకు నౌకల రాకపోకలకు ఆటంకం ఏర్పడడంతో కాకినాడ సీ పోర్ట్స్ అధికారులు నిత్యం డ్రెడ్జింగ్ చేపడుతూ ఉంటారు. గోదావరి నుంచి వచ్చే ఇసుక కారణంగా ఐలాండ్ విస్తీర్ణం పెరుగుతూ ఉంటుంది. ఇది పోర్టు కార్యకలాపాలకు అడ్డంకిగా ఉంటుందనే కారణంతో సముద్ర తీరానికి, ఐలాండ్‌కి మధ్య అధికారులు ఏడాదిలో రెండు, మూడు పర్యాయాలు డ్రెడ్జింగ్ చేస్తుంటారు. ఈ డ్రెడ్జింగ్ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లేందుకు ఎవ్వరికీ అనుమతులు లేవు. నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా సీపోర్టు అధికారులు ఈ పనులను కానిచ్చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా లోతుగా డ్రెడ్జింగ్ చేయడం వల్ల సముద్ర కెరటాల స్వరూపం మారుతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. హోప్ ఐలాండ్ పశ్చిమం వైపు పరిధి పెరగకుండా డ్రెడ్జింగ్ చేస్తున్నారు. దీని వల్ల ఉప్పాడ, కొనపాపపేట గ్రామాల్లో సముద్రం కోతకు గురవుతుంది. కెరటాలు దిశ మార్చుకుని కాకినాడ-ఉప్పాడ మధ్య తీరాన్ని తాకుతున్నాయి. ఇక్కడ కెరటాల ఉధృతి కూడా ఎక్కువగా ఉంటోంది. అల్పపీడనాలు, తుపానులు వచ్చినప్పుడు రాకాసి అలలు ఎగసిపడుతూ తీరంలో కోత తీవ్రమవుతోంది. ఏటా ఉప్పాడ తీరం వద్ద పదుల సంఖ్యలో మత్స్యకారుల ఇళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఐదు దశాబ్దాల కాలంలో కిలోమీటరు మేర తీరం ముందుకు వచ్చింది. ఫలితంగా దాదాపు 1,500 ఇళ్లు, పలు దేవాలయాలు, ప్రభుత్వ భవనాలు సైతం సముద్రంలో కలిసిపోయాయని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. డ్రెడ్జింగ్ వల్ల హోప్ ఐలాండ్‌తో పాటు సమీపంలో ఉన్న తీర ప్రాంతానికి ప్రమాదం పొంచి ఉంది. దీనిపై గతంలో ఢిల్లోలోని అటవీ, పర్యావరణ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. సహజ సిద్ధంగా ఏర్పడిన ఐలాండ్‌ను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. తీర ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. డ్రెడ్జింగ్ సమస్యకు అటవీ, పర్యావరణ శాఖ అధికారులు పరిష్కారం చూపాలి.



**అన్నమయ్య జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేషన్ అధికారికి ఏపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీని పరిచయం చేస్తున్న రాష్ట్ర అదనపు కార్యదర్శి చంగల్రాయమందడి చిత్రంలో అన్నమయ్య జిల్లా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.ఎం.డి ఇలియాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కుమార్ , చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్,జిల్లా కార్యదర్శి దాము ,చిత్తూరు డివిజన్ కన్వినర్ గిరిబాబు తదితరులు ఉన్నారు**

## ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో, టిడిపి చీరాల,బాపట్ల నియోజకవర్గాల ఇన్చార్జిలు



చీరాల, మార్చి 17, ప్రజాపాలన : చీరాల మండలం, దేవినూతల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాలయం నందు, సాంప్రదాయ బ ద్ధంగా నిర్వహిస్తున్న, శ్రీ సీతారామ లక్ష్మణాంజనేయ విమానశిఖర ధ్వజస్తంభ ప్రతిష్టామహోత్సవ కార్యక్రమంలో, ముఖ్యఅతిధులుగా తెలుగు దేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ చీరాల ఇన్‌ఛార్జ్ యం.యం.కొండయ్య లు పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వచనాలు అందుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయఅభివృద్ధి పనుల కొరకు,టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన.నరేంద్రవర్మ, వేగేశన ఫౌండేషన్ ద్వారా, తన వంతు విరాళాన్ని, టిడిపి చీరాల నియోజక వర్గ ఇంచార్జ్ యం.యం.కొండయ్య చేతులమీదగా, ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.తొలుత స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకు లు, ముఖ్యఅతిథులుగా హాజరైన టిడిపి బాపట్ల, చీరాల నియోజకవర్గాల ఇన్చార్జిలకు, ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం, ఆలయకమిటీ వారు మర్యాదపూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో బాపట్ల,చీరాల నియోజకవర్గాల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో 4 తీర్మానాలు ఏకగ్రీవ ఆమోదం

### మమ్మల్ని గుర్తించండి అంటూ నిరసన తెలిపిన టి.డి.పి. కార్పొరేటర్లు.. పోలీసుల రంగ ప్రవేశం





మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన మార్చి 15 : శుక్రవారం నగరపా లక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సదరు సమావేశములో 4 తీర్మానాలు ఏక గ్రీవ ఆమోదం చేశారు. బొల్లెద్దు భక్తి బాబు తల్లి గారైన శ్రీమతి బొల్లెద్దు రత్నం వారి సొంత స్థలంలో సెయింట్ మేరీస్ ఏ ఏ ఎం. ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసి ఉన్నారు జీవో నెంబర్ 29 మార్చి 2019 ప్రకారం స్కూలు నడుపుట ప్రభుత్వం నిలుపుదల చేశారని, సదరు స్కూలు సర్వేనెంబర్ 274-3 లో గల స్థలాన్ని భూ వినియోగ ముగా మార్చవలసినదిగా కోరారు. ప్రతిపాదించిన స్థలం నివాసయోగ్య పు భూమి గా మార్చుటకు అభ్యంతరములు వచ్చి ఉండలేదని భూవినియోగంగా మార్చే ప్రతిపా దనలు వైస్ చైర్మన్ మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి పంపుటకు కౌన్సిల్ తీర్మానం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించే గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి నీటి సరఫరా కోసం ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ వారి అర్జీని, కౌన్సిల్ నిర్ణయించి నీటి సరఫరా చేయాలని ఏకగ్రీవ తీర్మానము చేశారు . మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స ల 33 శాతం దాకా అద్దె పెంచాలని , షాపుల లీజు అగ్రిమెంట్ నిమిత్తం షాపు యజమాని కుటుంబ సభ్యుల్లో ఒకరి పేరుతో లీజు అగ్రిమెంట్ చేయుటకు కౌన్సిల్ ఆమోదించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డు నిమిత్తం, పైపు కల్వర్టు మరియు అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయుటకు వ్యయం 24.96 లక్షలు ఆమోదించుటకు తీర్మానించిరి. కౌన్సిల్ సమావేశంలో నిర్ణయాలన్నీ ప్రజాభిప్రాయం మేరకు లేవని , ఏకపక్షంగా నిర్ణయాలు కి వ్యతిరేకంగా టిడిపి కార్పొరేటర్లు సమతా కీర్తి, చిత్త జల్లు రాము, అనిత, సుధాకర్, ఆనంద్ తమ నిరసన తెలుపుతూ కౌన్సిల్ సమావేశంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆందోళన చేశారు. ఈ సందర్భంలో పోలీసు లు. వచ్చి వారి ఆందోళన విరమిం ప జేశారు. సమావేశానికి వచ్చిన మమ్మల్ని మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోలీసుల తో గెంటించి వేయడం, నిలువరించడం అన్యాయం అని టి.డి.పి. కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి కౌన్సిల్ సమావేశాలు ముగించాం, మమా అనేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయానికి నిరసనగా టి.డి.పి.కార్పొరేటర్లు నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణం బయట తమ నిరసన తెలిపారు.. ఈ కౌన్సిల్ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత, లంకా సూరిబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కమిషనర్ చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# నడిరోడ్డు మీద నరికేసాడు

కాకినాడ :కాకినాడలో జిల్లా పరిషత్ సెంటర్ వద్ద కానిస్టేబుల్ హత్య అనే వార్త లో పూర్తి నిజం లేదని కాకినాడ డిఎస్పీ మురళీకృష్ణరెడ్డి అన్నారు. జరిగిన ఘటనపై అయన వివరణ ఇచ్చారు. శుక్రవారంఉదయం రోడ్డు పక్కన వ్యన్ పై కొబ్బరి బొండాలు అమ్ముతున్న పెంటా వెంకట దుర్గాప్రసాద్ దగ్గరకు తన విధుల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. చిన్నారావు అక్కడి వెళ్లారు. వ్యాన్ రికార్డులు, వ్యాన్ ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వివరాలు గురించి అడిగారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ముందుగా తిట్టుకున్నారు. ఆవేశానికి లోనైన కొబ్బరి బొండాలు వ్యాపారి కొబ్బరి బోండాల కత్తితో అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావును నరికాడు. ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. నిందితుడిని అదుపులో తీసుకున్నారు. తీవ్ర గాయాలపాలయిన అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావును కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం తరలించామని అయన అన్నారు.

# ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి

పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 17 (ప్రజా పాలన ప్రతినిధి,): పల్నాడు జిల్లా లో జగనన్న స్వచ్ఛ సంకల్ప్ కార్యక్రమాలను సమర్ధ వంతం గా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఐ.టి.సి బంగారు భవిషత్తు - సెర్ప్ సంస్థ ఏర్పాటు చేసిన పలు స్వచ్ఛ సంకల్ప్ కార్యక్రమ ఘన వ్యర్థాల నిర్వహణ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. సంస్థ ప్రతినిధులు ఐ.టి.సి.(ఎం.ఎస్.కే) ప్రోగ్రామ్ మేనేజర్ గౌరీ నాయుడు పల్నాడు జిల్లా లోని పలు గ్రామాల్లో ఐ.టి.సి. సంస్థ ద్వారా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను స్టాల్స్ లో ఏర్పాటు చేసిన పలు రకాల ప్రదర్శన లను చూపించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐ.టి.సి. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. అనంతరం డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాల్ నందు ఏర్పాటు చేసిన స్వచ్ఛ సంకల్ప్ ఘన వ్యర్దల నిర్వహణ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం ప్రభుత్వ భాగస్వామ్యం తో 40 గ్రామాల్లో స్వచ్ఛ సంకల్ప్ కార్యక్రమాలకు అవసర మైన పరికరాల పంపిణి తో పాటు మరిన్ని సామజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటికి రెండవ సెప్టిక్ ట్యాంక్ లను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని, వీటి తో పాటు మురుగు నీటి పారుదలను సక్రమం గా ఉండేలా చర్యలు తీసుకుంటే పెరటి తోటల పెంపకాలకు ఆ నీరు ఉపయోగించు కావచ్చునని అన్నారు. గ్రామ పంచాయతీలు చెత్త సేకరణ ద్వారా ఆదాయం పొందే మార్గాలు, ఇతర కార్యకలాపాలతో నిధులను సమకూర్చుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరుచుకోవడానికి ఐ.టి.సి. మరయు సెర్ప్ సంస్థల ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ఉపయోగించుకొని గ్రామాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని ఆదేశించారు. పల్నాడు జిల్లా లోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ సంకల్ప్ కార్యక్రమం పై శిక్షణ మరయు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, కరపత్రాల ద్వారా ప్రచారం



నిర్వహించడం, విజ్ఞాన యాత్రలకు తీసుకు వెళ్ళడం, స్వచ్ఛ పల్లెలు గా తీర్చి దిద్దడం వంటి ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఐ.టి.సి. - సెర్ప్ సంస్థల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా పంచాయతి అధికారి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ కో - ఆర్డినేటర్ గోపాల కృష్ణ, డి.పి.ఆర్.సి.పద్మాకర్, ఐ.టి.సి. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్, సెర్ప్ సంస్థ ప్రతినిధులు కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఆయా మండలలాల మండల పరిషత్ అధికారులు, మండల పరిషత్తు విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఐ.టి ఖరగ్ పూర్ నుండి డాక్టరేట్ పొందిన మన్నేపల్లి తేజకు ప్రశంసల వెల్లువ

### - అభినందనలు తెలిపిన ఆయా రంగాల ప్రముఖులు



చీరాల, మార్చి 17, ప్రజాపాలన : చీరాల వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.ఎన్.కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య కుమారుడు తేజ డాక్టరేట్ పొందటం పట్ల, ప్రశంసలు వెల్లువెత్తాయి.చీరాల కొత్తపేటకు చెందిన చీరాల వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.యన్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య, పద్మాంజలి దంపతుల కుమారుడు మన్నేపల్లి తేజకు, పశ్చిమ బెంగాల్‌లోని ఐ.ఐ.టి ఖరగ్‌పూర్ యూనివర్సిటీ పి.హెచ్.డి ప్రధానం చేసింది. ఖరగ్‌పూర్ యూనివర్సిటీలోనే బి.టెక్, ఎం.టెక్ పూర్తి చేసిన తేజ అదే యూనివర్సిటీలో, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ అరవింద రాత్రే పర్యవేక్షణలో, “స్పార్స్ ఆల్గోరిజం ఫర్ ఇఇజి సోర్స్ లోకలైజేషన్” అను అంశంపై పి.హెచ్.డి పూర్తి చేశారు. కాగా తేజ అనేక పరిశోధనావ్యాసాల్ని సమర్పించగా, అవి ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఆ వ్యాసాల్ని పరిశీలించిన అమెరికాలోని హ్యూస్టన్‌లో ఉన్న, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ హెల్త్(యూ.టి.హెచ్), పోస్ట్ డాక్టోరల్ చేసేందుకు అవకాశం కల్పిస్తూ, 4570 డాలర్స్ వేతనం తో, వర్కింగ్ వీసాను పొందేందుకు అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ, ఇఇజి ద్వారా బ్రెయిన్ నుంచి వచ్చు సిగ్నల్స్, బ్రెయిన్ యొక్క కార్యాచరణ అనగా బ్రెయిన్ యొక్క సాధారణ, అసాధారణ పనితీరు, ఎపిలెప్సీ, బ్రెయిన్ ట్యూమర్స్ స్థితిగతులు మొదలగు అంశాలపై బయో మెడికల్ ఇమేజింగ్‌లో తాను పరిశోధన చేసి,పలువ్యాసాలు వ్రాశానని తెలిపారు.కాగా తనకు విద్యాభ్యాసం చేసి,నిరంతర ప్రోత్సాహం అందించిన, ఉపాధ్యాయులు జి.ఇజ్రాయిల్, మేరీ రాజకుమారి లకు, పిహెచ్‌డి కి, సహకారం అందించిన రీసెర్చ్ గైడ్ ప్రొఫెసర్ అరవింద రాత్రేతో పాటు, తన కుటుంబానికి సహాయ సహకారాలు అందించిన, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుటుంబానికి, ఎల్లప్పుడూ తమ కుటుంబం రుణపడి ఉంటుందని,పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఐ.టి ఖరగ్‌పూర్ నుండి పిహెచ్.డి తో పాటు, టెక్సాస్ యూనివర్సిటీ నుండి పోస్ట్ డాక్టోరల్ ఆఫర్ పొందిన తేజను, చీరాల ఎం.ఎల్.ఎ.కరణం బలరామకృష్ణమూర్తితో పాటు, వై.సి.పి.ఇంచార్జ్ కరణం వెంకటేష్, వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.యన్ కళాశాల సెక్రటరీ అడ్డగడ వేణుగోపాల్, గోరంట్ల సుధారాణి, చీరాలలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోరంట్ల కిరణ్, పావులూరు వెంకట సుబ్బారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ బాల సుబ్బారావు, మన్నేపల్లి బ్రహ్మయ్య, డాక్టర్. టి.రోశయ్య, టి. భూపేంద్ర, పి.రాధాకృష్ణమూర్తి, జి.సుబ్బారావు, డాక్టర్ తనూజ తదితరులు, తండ్రికి తగ్గ తనయుడివి అనిపించుకున్నావంటూ, ఆయా రంగాల ప్రముఖులు డాక్టర్ తేజని అభినందించారు.

## ‘సీఎంకు కర్రకాల్చి వాతపెట్టేలా పట్టభద్రుల తీర్పు’

అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కి కర్రకాల్చి వాతపెట్టేలా పట్టభద్రుల తీర్పు ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజల తిరగబడితే ఫలితం ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగినా ప్రజలు తమ పక్షానే నిలిచారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులని భావించి మూడు రాజధానులంటూ మోసాగించే యత్నం చేశారని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోతే మూడు రాజధానులకు ప్రజలు వ్యతిరేకంగా అనే భావన వ్యక్తమవుతుందని వైసీపీ నేతలే ప్రచారం చేశారన్నారు.అభివృద్ధే తమ నినాదం అని ఉత్తరాంధ్ర ప్రజలు చాటి చెప్పారని అన్నారు. విశాఖలో రూ.40 వేల కోట్ల భూములను వైసీపీ కొల్లగొట్టిందని తాము చూపిన ఆధారాలు ప్రజలు నమ్మి ఓటు వేశారని తెలిపారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 18, మార్చి 2023

# ఇపిఎస్ పెన్షనర్ల ఉసురు తీస్తున్న మోడీ ప్రభుత్వం

మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఇపిఎస్ పెన్షనర్లను (ఇపిఎఫ్ చందాదారులంతా ఇపిఎస్ పెన్షనర్లే) ముప్పుతిప్పలు పెడుతోంది. కోర్టు తీర్పుల ప్రయోజనాలను కూడా దక్కకుండా చేస్తోంది. అథమ స్థాయిలో ఉన్న కనీస పెన్షన్ వెయ్యి రూపాయలను పెంచటానికి తిరస్కరిస్తోంది. 2014 ఎన్నికల సమయంలో ఇపిఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచుతామని మ్యానిఫెస్టోలో బిజెపి వాగ్దానం చేసింది. ఇంత వరకు ఆ వాగ్దానాన్ని అమలు చెయ్యలేదు. కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు, డి.ఎ అమలు కోర్కెలను పట్టించుకోవటంలేదు. ఇపిఎస్ పెన్షనర్లకు సామాజిక పెన్షన్ల కంటే తక్కువ పెన్షన్ అందడం దారుణం. మరోపక్క ఇపిఎఫ్ చట్టం ప్రకారం పరిమితికి మించి వాస్తవ వేతనాలపై ఉద్యోగులు, యాజమాన్యాలు పి.ఎఫ్ చెల్లించిన లేదా చెల్లిస్తున్న వారు అధిక పెన్షన్‌కు అర్హులని చెప్పటంలో అత్యున్నత న్యాయస్థానం పిల్లిమొగ్గలు వేస్తోంది. అధిక పెన్షన్ పొందాలంటే సర్వీసులో ఉండగా తాము, తమ యాజమాన్యాలు ఇపిఎస్ పథకం ప్రకారం 11(3) ఆప్షన్ ఇవ్వాలని, అప్పుడు మాత్రమే మేనేజ్‌మెంట్ వాటాలో 8.33 శాతం పెన్షన్ ఫండ్‌కు మళ్ళించబడుతుందని తమకు తెలియదని, ఇప్పుడు ఆ అవకాశం ఇవ్వాలని 2014కు ముందు రిటైర్ అయిన వారు కోర్టు మెట్లు ఎక్కారు. అలా రిటైర్ అయిన వారు తమకు వచ్చిన మేనేజ్‌మెంట్ వాటాలో 8.33 శాతం తిరిగి కడితే వారికి అధిక పెన్షన్ చెల్లించాలని అంతిమంగా 2016లో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. 2016 సుప్రీం కోర్టు తీర్పును మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు నటించింది. పి.ఎఫ్ వెనక్కి కట్టిన వారికి అధిక పెన్షన్ మంజూరు చేసి కొంత కాలం ఇచ్చి ఆపివేసింది. అధిక పెన్షన్ ఇస్తే పెన్షన్ ఫండ్ కరిగిపోతుందని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అదే సమయంలో 2014 ఆగస్టు 22న పి.ఎఫ్ పరిమితిని రూ.6500 నుండి రూ.15 వేలకు పెంచుతూ మోడీ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వివాదాస్పదమైంది. రూ. 15 వేలకు మించి అధిక పి.ఎఫ్ కట్టే వారికి మేనేజ్‌మెంట్ వాటాలో 8.33 శాతం పెన్షన్ ఫండ్‌కు బదిలీ కావాలంటే 11(4) ప్రకారం జాయింట్ ఆప్షన్‌ను 6 నెలల లోపు ఇవ్వాలంది. 15 వేలకు మించి వాస్తవ వేతనం మీద పెన్షన్ రావటానికి ఉద్యోగి అదనంగా 1.16 శాతం చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇంతకు ముందు ఇపిఎఫ్ చట్టం, ఇపిఎస్ ల ప్రకారం 1.16 శాతాన్ని తన బాధ్యతగా చెల్లించింది. దీంతో పాటుగా పెన్షనబుల్ శాలరీ లెక్కింపుకు ఆఖరు 12 నెలల సరాసరిని మోడీ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌లో ఆఖరు 60 నెలల సరాసరిగా మార్చింది. ఈ మార్పు వలన పెన్షన్ మరింతగా తగ్గింది. 2014 మోడీ ప్రభుత్వ నోటిఫికేషన్‌ను కేరళ హైకోర్టు కొట్టివేసింది. దీనిపై కూడా మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళింది. 2014 నోటిఫికేషన్ పైన, అధిక పెన్షన్ ఆప్షన్ల పైన సుప్రీం కోర్టు బెంచ్ ముందు 4 సంవత్సరాల పాటు వాదోపవాదాలు నడిచాయి. అంతిమంగా 2022 నవంబర్ 4న ఈ రెండింటిపై సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. వాదోపవాదాలు జరుగుతున్న సమయంలోనే సుప్రీం కోర్టు ప్రభుత్వ వాదనలు కొన్నింటి వైపు మొగ్గు చూపినట్లు కనబడింది. నవంబర్ తీర్పు కొంత మందికి తీపిని, మరి కొంతమందికి చేదును అందించింది. చేదును అందించిన మేరకు మోడీ ప్రభుత్వం సంతోషపడింది. అయితే ఆ తీపిని కూడా పెన్షనర్లకు అందకుండా చేసేందుకు ప్రయత్నిస్తోంది. 2014కు ముందు పదవీ విరమణ చేసి సర్వీసులో ఉండగా హయ్యర్ పెన్షన్ ఆప్షన్ 11(3) ఇవ్వని వారికి తన తీర్పు ఎటువంటి ప్రయోజనం కలిగించదని సుప్రీంకోర్టు చెప్పింది. వీరందరికి సుప్రీంకోర్టు తీర్పు నష్టం చేసింది. ఈ విషయంలో మోడీ ప్రభుత్వ వాదనలతో సుప్రీంకోర్టు ఏకీభవించినట్లు అయ్యింది. 2016లో తాను ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా అత్యున్నత న్యాయస్థానం 2022 నవంబర్ 4న తీర్పు చెప్పింది. మూడు రకాల ఇపిఎస్ పెన్షనర్లకు మాత్రమే అధిక పెన్షన్ వచ్చే అవకాశాలను సుప్రీం కోర్టు తీర్పు కల్పించింది. 1) 2014కు ముందు రిటైర్ అయిన వారు తాము సర్వీసులో ఉండగా (స్కీమ్‌లో సభ్యులుగా ఉండగా) అధిక పెన్షన్‌కు జాయింట్ ఆప్షన్ 11 (3) ఇచ్చి ఉండి, ఆ ఆప్షన్‌ను ఇపిఎఫ్ సంస్థ నిరాకరిస్తే అటువంటి వారికి మరలా 11(3) ఇచ్చే అవకాశం కల్పించింది. 2) 2014 సెప్టెంబర్ 1 నాటికి సర్వీసులో ఉండి ఆ తరువాత రిటైర్ అయిన వారు 3) ఇప్పటికీ సర్వీసులో కొనసాగుతున్న వారు. ఈ రెండు రకాల ఇపిఎఫ్ చందాదారులు, వారి యాజమాన్యాలు అధిక పెన్షన్ కోసం జాయింట్ ఆప్షన్‌లు 11 (3), 11 (4) రెండూ ఇచ్చే అవకాశం కల్పించింది. అధిక పెన్షన్ అనేది పి.ఎఫ్ పరిమితికి మించిన వాస్తవ వేతనాలపై పిఎఫ్ చెల్లించిన వారికే వర్తిస్తుంది. పరిమితికి మించిన వాస్తవ వేతనాల మీద ఉద్యోగులు, యాజమాన్యాల పిఎఫ్ వాటాలు కట్టడమనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార రంగం, యూనియన్లు ఉన్న కొన్ని సంఘటిత ప్రైవేటు పరిశ్రమలు, షాపులు, సంస్థలలో మాత్రమే జరుగుతోంది. మిగతా ప్రైవేటు రంగంలో పరిమితులకు లోబడి చెల్లిస్తున్నారు. మోడీ ప్రభుత్వం సెప్టెంబర్ 1వ తేదీ నాటికి సర్వీసులో ఉండి ఆ తరువాత రిటైర్ అయిన వారు, సర్వీసులో కొనసాగుతున్న వారికి కూడా అధిక పెన్షన్ ఇవ్వటానికి సుముఖంగా లేనట్లు కనపడుతోంది. వీరికి 11(3), 11(4) ఆప్షన్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు అధికారికంగా ఇపిఎఫ్ వెబ్‌సైట్‌లో కేవలం 11(3) ఆప్షన్‌ను మాత్రమే పెట్టింది. 11(4) ఇంత వరకు పెట్టలేదు. కేవలం 11 (3) ఆప్షన్ ఒక్కటే తీసుకుంటే రూ.6500 నుండి రూ.15 వేల వరకు ఉన్న వేతనాలపైన మాత్రమే అధిక పెన్షన్ వస్తుంది. రూ.15 వేలకు మించిన వేతనాలపై పెన్షన్ రాదు. 11(3) ఆప్షన్‌లో కూడా మోడీ ప్రభుత్వం మోసకారితనంగా వ్యవహరించింది. ఆన్‌లైన్‌లో ఆప్షన్ లెటర్‌ను పూర్తి చేసే సందర్భంలో అంతకు ముందు 11(3) ఆప్షన్ లెటర్ ఇచ్చారా అని అడుగుతోంది. ఇవ్వలేదు అన్న తరువాత ఆప్షన్ లెటర్‌ను పూర్తి చెయ్యటం ముందుకు కదలటం లేదు. సుప్రీం కోర్టు తీర్పును కాదనకుండా కొంత కాలం అటు ఇటూ నడిపించి మరలా సుప్రీంకోర్టుకు వెళ్ళే ప్రయత్నం చేస్తున్నది. 2014 నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. పైగా చట్టాల జోలికి తాము పోలేమని చెప్పింది. దాంతో ఆ నోటిఫికేషన్‌లో ఉన్న పెన్షనర్ల వ్యతిరేక క్లాజులు అన్నీ యథాతథంగా కొనసాగుతాయి. కాని 1.16 శాతం ఉద్యోగి కట్టాలి అని చెప్పటం మాత్రమే చట్టవ్యతిరేకమన్నది. 1.16 శాతం ఎవరు కట్టాలో ఇతమిద్ధంగా తేల్చకుండా వదిలేసింది. ఈలోగా ఉద్యోగుల నుండి వసూలు కొనసాగుతున్నది. ఈ భాగం కూడా మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా, కేరళ హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఉన్నది. 2022 నవంబర్ 4 సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన సమయంలో...ఇపిఎస్ పెన్షనర్లకు పెద్ద మొత్తంలో పెన్షన్‌లు పెరగబోతున్నట్లు ఒక ప్రధాన తెలుగు పత్రిక శీర్షికలు పెట్టింది. మరి కొంతకాలానికి అదే పత్రిక ఇపిఎఫ్ సంస్థ ఇపిఎస్ పెన్షనర్లకు షాక్ ఇచ్చినట్లుగా వార్తలు ప్రచురించింది.

# వరుస అగ్నిప్రమాదాలు జరుగుతున్నా చలనం లేని ప్రభుత్వం

## నిలువెత్తు నిర్లక్ష్యం తో గాల్లో కలుస్తున్న ప్రాణాలు

**డా యం. సురేష్ బాబు, అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్**

సికింద్రాబాద్‌లోని స్వప్న లోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్వప్న లోక్ కాంప్లెక్స్‌లోని 4,5,6, 7, 8వ అంతస్తుల్లో గురువారం రాత్రి భారీగా మంటలు ఎగిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది.. ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పది ఫైర్ ఇంజిన్లతో మంటలను ఆర్పుతున్న, దట్టమైన పొగలు కమ్ముకోవడంతో మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. స్వప్న కాంప్లెక్స్ లోపల ఆరుగురు యువకులు మంటల్లో చిక్కుకొని మరణించారు. భవనంపై నుంచి కొందరు వ్యక్తులు తమ ఫోన్లలో లైట్ చూపిస్తూ తమను కాపాడాలని కోరుతున్నారు. గత నెలలో నల్లగుట్టలోని డెక్కన్ స్పోర్ట్స్ షాప్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది .గత సంవత్సరం సికింద్రాబాద్ క్లబ్లో జరిగిన అగ్ని ప్రమాదానికి క్లబ్ పూర్తిగా కాలి బూడిదైంది. రూబీ హోటల్లో జరిగిన అగ్నిప్రమాదంలో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం వెనుక అసలు కారణాలను అగ్నిమాపక శాఖ వివరించింది. సెల్లార్ లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్ లో ముందు ఫైర్ వచ్చిందని.. అందులోని బ్యాటరీలు పేలిపోవడం వల్ల మంటలు వ్యాపించాయని తెలిపింది. మూడు గంటల పాటు మంటలు ఆర్పేందుకు శ్రమించామని మొత్తం 8 మంది చనిపోయారు. భోయిగూడ గుజిరీగోదాములో జరిగిన అగ్ని ప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన పదుకొండుమంది మృత్యువాత పడ్డారు ఒకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. దేశంలోపారిశ్రామిక ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా పారిశ్రామిక భద్రతా విధానాన్ని తీసుకురాకుండా, అసంఘటిత రంగాల్లోపనిచేసేకార్మికులకు మెరుగైన వసతి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధవహించక పోవడంతో కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ , ఎక్స్గ్రేషియా , కాంపెన్సేషన్ దొరకడం లేదు. పరిశ్రమల భద్రత కోసం అలాగే పది మంది కంటే ఎక్కువ కార్మికులు పనిచేసే చోట బలమైన రెగ్యులేటరీవ్యవస్థను రూపొందించాలి. ప్రస్తుతమున్న రెగ్యులేటరీవ్యవస్థ ఎందుకూపనికి రాకుండా పోయింది .నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునేలా విధానాలు రూపొందించాలి,ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్ పార్టీ తనిఖీలు ఉండడంలేదు. ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే రూ.50 లక్షల పరిహారం ఇచ్చేలా చూడాలి అలాగే జనావాసాలలో పరిశ్రమలు, గోదాములు, రద్దీ ప్రదేశాలలోప్రజలకుఇబ్బంది కలిగించే పరిశ్రమల పట్ల ప్రభుత్వం కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశ్రామిక ప్రమాదాలు, గోదాములు, గుజరీ, తుక్కు వ్యాపార సముదాయాలల్లో నివారణ చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించకఏండ్లు గడుస్తుంది. ప్రమాదాలు జరిగిన తర్వాతపనికి మాలిన సెక్షన్లువిధించి యజమానులు బయటకు వేస్తున్నారుతప్ప కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రతి నెల పరిశ్రమల్లో భద్రత, ప్రమాదాలు, కాలుష్య నివారణ అంశాలపై విస్తృతంగా చర్చించి నివారణోపాయాలు వెదకాలి. కొత్తగా ఇండస్ట్రియల్ సేఫ్టీ పాలసీ తీసుకువచ్చి, పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ పటిష్టం చేయాలి. దాదాపు డెబ్బై శాతం వాణిజ్య సముదాయాలు, షాపులు, గోదాములలో ఫైర్ ఎక్సటెంగ్విషర్లు ఉండడం లేదు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులను హై రిస్క్ జోన్లను గుర్తించాలి. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి పరిశ్రమలు ఉన్నాయన్న వివరాలు ఇండస్ట్రియల్అట్లాసులో పొందుపరచాలి. పరిశ్రమలు ఏర్పాటుచేయాలనుకునే వారు కూడా.. కేటగిరీ ప్రకారం ఎక్కడ ఏర్పాటుచేసుకోవాలో నిర్ణయించుకునేలా వివరాలుండాలి. పరిశ్రమలు కాంప్లియన్స్ (సమ్మతి) నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలి. స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారినిఇండస్ట్రియల్, గోదాముల సేఫ్టీ సంఘంలో బాధ్యులుగాచేర్చాలి. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై ప్రదర్శించాలి. థర్డ్ పార్టీ తనిఖీలు కూడా వీటిపై ఉండాలి. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కూడా నిబంధనలు అమలవుతున్నాయా? లేదా? చూడాలి. పర్యవేక్షణ యంత్రాంగం బలంగా ఉండాలి. ఇప్పుడు జరిగిన దుర్ఘటనలో నిరోధకాలు ఉంటే ఆ ప్రమాదం జరిగేది కాదు. ఎవ్వరూ పర్యవేక్షణ చేయకపోవడంవల్లే ఈ సమస్య వచ్చింది. పాశ్చాత్య దేశాల్లో కాంప్లియన్స్ నివేదిక ఇవ్వకపోతే భారీ జరిమానాలు వేస్తారు. కానీ, మన దగ్గర అలాంటి పరిస్థితిలేదు. మనం కూడా ఇలాంటి విషయాల్లో కఠినంగా ఉండాలి. పారిశ్రామిక ప్రమాదాలకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. పరిశ్రమల్లో ప్రత్యేక తనిఖీలు

దేశంలోని పరిశ్రమల్లో సురక్షిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్(ప్రత్యేక తనిఖీ) నిర్వహించి, ఇందుకోసం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్, బాయిలర్స్ విభాగం ఇన్‌స్పెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి ఆర్వో, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, జిల్లా అగ్నిమాపక అధికారి సభ్యులుగా జిల్లా స్థాయి కమిటీని రూపొందించాలి. బాయిలర్స్‌విభాగంలో, పరిశ్రమల శాఖ లో, అగ్నిమాపక శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి. పరిశ్రమల్లో వంద రోజుల కొకసారి స్పెషల్ డ్రైవ్‌ను పూర్తి చేసి, ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం మరియు ప్రజల కొరకు పోర్టల్ లో ఉండాలి. విష, ప్రమాదకర రసాయనాల తయారీ పరిశ్రమలు, ప్రమాదకర విష పదార్థాలు నిల్వ చేసే పరిశ్రమలు. .పేలుడు స్వభావం ఉన్న పదార్థాలను నిల్వ చేసి, వాటిని తయారు చేసే పరిశ్రమలు విభాగాలుగా వర్గీకరించి పరిశ్రమల్లో, పని చేసే చోటు లో ప్రమాదనివారణకు చర్యలు చేపట్టేలాజిల్లా స్థాయి కమిటీలు రూపొందించుకొని విధిగా తనిఖీ చేయాలి

# బహుముఖ ప్రతిభాశాలి, రచయిత్రి కె.రామలక్ష్మి

ఈ నెల రెండవ తేదీన కన్నుమూసిన కె.రామలక్ష్మి తొలి తరం పాత్రికేయురాలు, రచయిత్రి. ఆనాటి మద్రాసు (చెన్నై) నగరంలో తెలుగు సాహిత్య ప్రతినిధిగానే గాక స్నేహశీలిగా విస్తృత పరిచయాలతో ఆమె కీలక పాత్ర పోషించారు. ప్రముఖ రచయిత, పరిశోధకుడు ఆరుద్ర సతీమణిగా ఆయన అపార కృషికి అండదండలందించారు. కాకినాడ జిల్లా కోట నందూర్‌లో 1930 డిసెంబర్ 31న పుట్టిన రామలక్ష్మి బి.ఎ పట్టభద్రురాలు. అప్పటికే ఆంధ్ర ఆంగ్ల భాషలలో ఆమెకు మంచి పట్టుండేది. ఖాసా సుబ్బారావు సంపాదకత్వంలోని స్వతంత్ర పత్రిక ఆంగ్ల విభాగంలో ఆమె పనిచేశారు. తెలుగులో గోరా శాస్త్రి చూస్తుండేవారు. అప్పట్లోనే ఆవెు సమీక్షలు రాసేవారు. సి.నారాయణరెడ్డి కొత్తలో రాసిన 'నవ్విన పువ్వు' కావ్యాన్ని సమీక్షిస్తూ 'ఈ కవి నవ్వని పువ్వు' అని రాయడం చాలా మంది చెప్పుకునేవారు. గేయం రాయాలి నేను గేయం రాయాలి అని వర్ణిస్తూ ఒక కవిత రాస్తే ఆమె తన సమీక్షలో అదేదో రాసేస్తే అయిపోతుంది కదా అని చమత్కరించడాన్ని ఆయనే నవ్వుకునేవారు. ఆ రోజులలో కృష్ణశాస్త్రి, శ్రీరంగం నారాయణబాబు, శ్రీశ్రీ వంటి వారితో బాగా సన్నిహితంగా మెలిగేవారు. 1954లో శ్రీశ్రీ, టాకీపులి హెచ్.ఎం రెడ్డి సాక్షి సంతకాలతో ఆమెకూ ఆరుద్రకూ పెళ్లి జరిగింది. వారికి ముగ్గురు కుమార్తెలు. 1954లోనే ఆమె తొలి కథా సంపుటి 'విడదీసే రైలుబళ్లు' ప్రచురించారు. ఆ రోజులలోనే ఆరుద్రకు సన్నిహితుడైన ప్రసిద్ధ రచయిత మల్లాది రామకృష్ణశాస్త్రి సూచనతో నవలా రచనవైపు మళ్లారు. ఈ గాజులు తొడిగించుకునే కథలు ఎన్ని రాసినా ఒకటే, కొత్త పంథా వైపు మరలడానికి ప్రయత్నించు అని ఆయన అన్నారని ఆమే చెప్పుకున్నారు. ఆ క్రమంలో రూపొందిన పార్వతీ కృష్ణమూర్తి కథలు సాహిత్యాభిమానుల అమితాదరణ పొందాయి. ఈ జంట తెలుగు సాహిత్యంలో నిలిచిపోతుంది చూడండని ఆయన మెచ్చుకున్నందుకు చాలా సంతోషించారట. ఆ సలహా తన ఆలోచనా ధోరణిని మార్చిందని కూడా చెప్పుకున్నారు. ఆంధ్రపత్రికలో రామలక్ష్మి ప్రశ్నలు జవాబుల శీర్షిక చాలా ప్రసిద్ధి. మాలతీ చందూర్ ఆంధ్రప్రభలో ప్రమదావనం పేరిట ఇచ్చే జవాబుల కన్నా రామలక్ష్మి ఆధునికంగా స్పందించేవారు. చెన్నైలో చివరి వరకూ వారు స్నేహంగా వున్నారు. స్త్రీల సమస్యల గురించి లేదా తర్వాతి కాలంలో స్త్రీవాదం గురించి చర్చలు మొదలవడం కన్నా బాగా ముందే



రామలక్ష్మి జీవితంలోనూ సాహిత్యంలోనూ మహిళల గొంతు వినిపించారు. శ్రీశ్రీ ఆరుద్రల బంధుత్వం, సాహిత్య సాన్నిహిత్యం రీత్యా ఆ కుటుంబానికి చాలా దగ్గరగా వుండేవారు. అయితే వ్యక్తిగత అలవాట్లే గాక రాజకీయ సిద్ధాంతాల రీత్యా కూడా రామలక్ష్మి ఆయనతో విభేదించారు. ఆమె అభ్యుదయ సాహిత్య శిబిరంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి కాదు. శ్రీశ్రీతో వివాదపడేవారు. అయితే కుటుంబాల పరంగా ఎందరికో మరీ ముఖ్యంగా మహిళలకు దగ్గరగా వుండేవారు. మాజీ ముఖ్యమంత్రి జయలలిత తల్లి సంధ్యతో స్నేహం కారణంగా ఆమెను చిన్నప్పటి నుంచి చూశారు. ఆరుద్ర 'గూఢచారి 116' చిత్రంలో తనకు పాట రాస్తే జయలలిత ఎంత సంతోషించిందని చెబుతుంటారు. మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, అలనాటి అనేకమంది దర్శకులు, రచయితలు, సంగీత దర్శకులు వారి స్నేహితులే. సుందరయ్య గారి గురించి చాలా గౌరవంగా చెప్పేవారు. భానుమతి, బాపు రమణ, ఎన్టీఆర్ సతీమణి బసవ తారకం వంటి వారి గురించీ అనేక విషయాలు చెప్పేవారు. సినిమా రంగంలో స్త్రీల పరిస్థితి ఆవెను ఆవేదనకు గురిచేసింది. ప్రసిద్ధ కవులు, రచయితలు, ప్రచురణకర్తల భార్యల దుస్థితిని బాహాటంగా విమర్శించేవారు. ఆత్రేయ భార్య వంటలు చేసి బతకడం వంటి పరిస్థితి జీర్ణించుకోలేకపోయారు. మలి దశలో రాసిన 'వెలిసిపోయిన దాంపత్యాలు' నవలలో ఈ తరహా జీవితాలను చిత్రించారు. 70, 80 దశకాల లోని రచయిత్రులలో ఒకరుగా వున్న రామలక్ష్మి ఆ అంశాలను ప్రస్తావించారు. ఆరుద్ర సినిమాలకు పాటలు, మాటలు రాస్తే రామలక్ష్మి కథలు సమకూర్చారు. వాటిలో విశ్వనాథ్ తీసిన 'జీవన జ్యోతి', దాసరి నారాయణరావు 'గోరింటాకు' ముఖ్యమైనవి. 'జీవన జ్యోతి' చిత్రానికి 1975లో నంది పురస్కారం అందుకున్నారు. దాసరి కథా విభాగంలో సహకరించేవారు. వాణిశ్రీ ఆవెుకు బాగా సన్నిహితం. గోరింటాకు కథలో కీలక కథాంశం రంగనాయకమ్మ రాసిన 'ఇదే నా న్యాయం' అన్న కథను పోలి వుండటంతో కోర్టు వివాదం నడిచింది. శోభన్ బాబు ఆమెను బాగా అభిమానించేవారు. ఎవరినైనా ముక్కుసూటిగా విమర్శించే రామలక్ష్మి ధోరణి కొందరికి రుచించేది కాదు. అయితే అభివృద్ధి నిరోధకంగా, పాలకులకు వంతపాడటం చేసిన వ్యక్తి కాదావె. శ్రీశ్రీతో జరిగిన వాదవివాదాలలో ఆవెను ఆయన తాటకేశ్వరి అని పేర్కొన్నారు. ఆ తర్వాత శ్రీశ్రీని ఇకపై ఏమీ అనబోనని ఆమె ఆరుద్రకు మాట ఇచ్చారట. అయితే తన రెండవ కుమార్తె రౌద్రి కవిత్వానికి ఆయనతో ముందుమాట రాయించుకోవడానికి స్వయంగా కలిసి అడగటానికి ఆమే వెళ్లారు. ఆయనా చాలా అభిమానంగా రాశారు! రామలక్ష్మి సెన్సార్‌బోర్డు సభ్యురాలుగా దీర్ఘకాలం పనిచేశారు. ఆ విధంగా ఎందరో నిర్మాతలకు సాయపడ్డారు. కరుణానిధి రాసిన కన్నగి నవల హక్కులు తీసుకుని అనువాదం చేశారు. సాహిత్యం లోతుపాతులు, గుణదోషాలు చక్కగా అంచనా వేసేవారు. నాటి మద్రాసులో ఆరుద్ర, రామలక్ష్మి మద్రాసు పరిచయం గల తెలుగువారికి, సాహిత్య సినీ జీవులకు పెద్ద దిక్కుగా వుండేవారు. ఆమె ఆయనను అబ్బారు అంటే ఆయన రామా అనేవారు. చివరి వరకూ వారు అలాగే అన్యోన్యంగా జీవించారు. 1985లో ఆయన షష్టిపూర్తికి ప్రజాశక్తి 'ప్రజాకళలు ప్రగతివాదులు' పుస్తకం ప్రచురించింది. ఆ కాపీలు తీసుకుని మద్రాసు వెళ్లి రాణీ సీతల్ హాలులో జరిగిన వేడుకల్లో పాల్గొన్నాను. ఈ అబ్బాయి అమ్మాయి అని సినారె వారిని సంబోధిస్తే హాలు కరతాళ ధ్వనులతో మార్మోగింది. ఆయనకు డయాలిసిస్ అవసరమైన సమయంలో హైదరాబాదులో వుండి చికిత్స జరిపించారు. సమగ్ర ఆంధ్ర సాహిత్యం ప్రజాశక్తి ప్రచురించిన సందర్భంగా నేను అప్పుడప్పుడు కలిసేవాణ్ని, ఆరుద్ర విజయవాడ వచ్చినప్పుడల్లా బొమ్మారెడ్డిగారితో పాటు వెళ్తుండేవాణ్ని. తను కమ్యూనిస్టు కాకున్నా రామలక్ష్మి గారు ఎంతో ఆదరంగా చూసేవారు. తర్వాతి కాలంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో తెలుగు అకాడమీ సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటాలను ప్రచురించింది. ఆమె వాటిని మరోసారి సరిచూసి అందంగా తీసుకొచ్చారు. 2018లో ఈ రచయితకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలపై తన అభిప్రాయాలు అనుభవాలు చెప్పారు. ప్రస్థానంకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ తను అభ్యుదయ భావాలకు వ్యతిరేకిని కానని స్పష్టం చేశారు. నిజానికి యూట్యూబ్‌లో ఆమె ఇంటర్వ్యూ ప్రసారమయ్యే వరకూ ఆమె హైదరాబాదులో వుంటున్నట్టు దాదాపు ఎవరికీ తెలియదు, అందులో ఒక పదం అనుకున్నట్టు ఎడిట్ కాకపోవడంపై విమర్శలు వచ్చాయి గాని ఆమె ఆ వయసులో అంత దృఢంగా స్పష్టంగా అభిప్రాయాలు చెప్పడం సంచలనం సృష్టించింది. యూ ట్యూబ్‌లో సైతం బాగా ట్రెండింగ్‌లోకి వచ్చి తమిళనాడు లోనూ వైరల్ అయింది. ఇప్పటికీ అది నడుస్తూనే వుంటుంది. అయితే తర్వాత మళ్లీ ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. ఇటీవల ఆరో ముద్రణ పొందిన శ్రీశ్రీ జయభేరి ఆరుద్రకు అంకితమిచ్చాను. ఈ విషయం రామలక్ష్మి గారికి చెప్పి మొదటి ముద్రణ కాపీ అందజేస్తే ధన్యవాదాలు చెప్పారు. వెంటనే చదివేసి బాగా రాశావయ్యా అన్నారు.

## చెన్నైలో వేడుకగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేకం

తిరుపతి మార్చి 17 తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు చెన్నై నగరవాసులను ఆశీర్వదించడానికి ఇక్కడ కొలువుదీరారని విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానంద స్వామి సంతోషం వ్యక్తం చేశారు. అమ్మఆశీస్సులు పొందుతున్న చెన్నై వాసులు అదృష్టవంతులని స్వామి చెప్పారు. చెన్నై జిఎన్ చెట్టి వీధిలో టీటీడీ నిర్మించిన శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంభాభిషేకం శుక్రవారం శాస్త్రోక్తంగా,అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శారదా పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి,చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్ష్యులు శేఖర్ రెడ్డి కృషితో అమ్మవారి ఆలయం అద్భుతంగా నిర్మించారని అన్నారు. ఆలయ నిర్మాణానికి స్థలం విరాళంగా ఇచ్చిన సినీనటి కాంచన,వారి కుటుంబ సభ్యులు అదృష్టవంతులని, వారికి శ్రీ వేంకటేశ్వరస్వామి,శ్రీపద్మావతి దేవి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. స్వామివారు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నా తమిళులు తమ సొంతదైవంగా భావిస్తారని స్వామి చెప్పారు. తమిళ నాడులో శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. మురుగన్ , శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి ఆశీస్సులతో తమిళనాడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించారు. దేశంలోని జ్యోతిర్లింగాలు,అష్టాదశ శక్తి పీఠాల్లో కెల్లా తిరుమల శ్రీవారు గొప్ప దేవుడని స్వామి కొనియాడారు. ప్రపంచంలో వేదాలు ఇంకా బతికి ఉన్నాయంటే అది శ్రీవేంకటేశ్వర స్వామి దయేనని, స్వామి వేద పరిరక్షకుడని చెప్పారు. అంతకు ముందు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, దేశంలో తిరుచానూరు తరువాత శ్రీ పద్మావతి అమ్మవారు చెన్నై నగరంలోనే కొలువుదీరారని చెప్పారు. స్థలదాత సినీనటి కాంచన వారి కుటుంబసభ్యులు, టీటీడీ స్థానిక సలహామండలి అధ్యక్ష్యులు శేఖర్ రెడ్డి సభ్యుల సహకారంతో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం అద్భుతంగా నిర్మించినట్లు ఆయన తెలిపారు. శ్రీశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణంలో తాము పాలుపంచుకోవడం అదృష్టమన్నారు. మహా కుంభాభిషేకం అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

### మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్ ..?

విజయవాడ, మార్చి 17,:పనితీరు ఆధారంగా ఏపీలో ఇద్దరు, ముగ్గురు మంత్రుల్ని తొలగించి వారి స్థానంలో మరికొందర్ని భర్తీ చేస్తారనే వార్తలు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పనితీరు ఆధారంగా మంత్రులపై చర్యలు ఉంటాయని క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ప్రచారం జరుగుతోంది.పనితీరు బాగోలేని మంత్రులను తొలగించేందుకు వెనుకాడనని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరిగింది. మంగళవారం క్యాబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారని పని తీరు బాగోలేని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించినట్లు కథనాలు వెలువడ్డాయి.సీఎం వ్యాఖ్యలతో ఏపీ క్యాబినెట్‌లో కీలక మార్పులు చోటు చేసుకుంటాయని ఊహాగానాలు మొదలయ్యాయి. మంత్రులు దాడి శెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాల్ పేర్లు తెరపైకి వచ్చాయి. వీరితో పాటు మరో మంత్రిని కూడా ఇంటికి పంపుతారని ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన తర్వాత క్యాబినెట్‌లో మార్పులు చేర్పులు ఉంటాయని నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో కొన్ని సామాజిక వర్గాకలు ప్రాధాన్యత లేకుండా పోయింది. ప్రధానంగా కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య వర్గాల నుంచి మంత్రి వర్గంలో ప్రాతినిథ్యం లేదు. రాష్ట్రంలో నియోజక వర్గాల వారీగా ఓటర్ల ప్రభావం, రానున్న ఎన్నికల్లో ఓటింగ్ సరళిని ప్రభావితం చేసే అంశాలపై ముఖ్యమంత్రి జగన్ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తెప్పించుకుంటున్నారు. క్షేత్ర స్థాయి సమాచారం ఆధారంగా మంత్రుల స్థానాల్లో మార్పులు చేస్తున్నారా లేకుంటే పనితీరు ఆధారంగా వేటు వేసేందుకు సిద్ధమవుతున్నారా అనేది చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ఏడాది ముందు క్యాబినెట్‌లో మార్పులు చేర్పులు రాజకీయంగా సాధారణమే అయినా ఫలానా



వారిపై వేటు పడబోతున్నట్లు వార్తలు వెలువడటం మాత్రం ఖచ్చితంగా వ్యూహాత్మ కమేనని చెబుతున్నారు. నిజానికి ఏపీ క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరికి మాత్రమే స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం గతంలో ఉండేది. ప్రభుత్వం ఏర్పడిన తొలి క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో కొడాలి నాని వంటి వారు మాత్రమే ప్రత్యర్థులపై దూకుడుగా, స్వేచ్ఛగా మాట్లాడేవారు. గత ఏడాది పదవి కోల్పోయాక ఆ స్వేచ్ఛ ఉన్న మంత్రులు క్యాబినెట్‌లో ఒక్కరు కూడా లేకుండా పోయారు.ఏపీ క్యాబినెట్ మంత్రులు, అధికార ప్రతినిధుల్లో ఎవరు ఏమి మాట్లాడాలన్నా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి రావాల్సిందే. వారి శాఖ పరమైన వ్యవహారాలు తప్ప రాజకీయంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయాలన్నా ప్రభుత్వ మీడియా సలహాదారుడి కార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా మీడియా ముందుకు రాకూడదనే ఆంక్షలు ఉన్నాయని మంత్రులు అంగీకరిస్తారు. మంత్రులు ఎవరైనా స్వేచ్ఛగా మాట్లాడితే మరుక్షణం వారికి వార్నింగ్ వచ్చేస్తుందని గతంలో మంత్రులుగా పనిచేసిన వారు అంతర్గత సంభాషణల్లో చెప్పుకుని వాపోయేవారు. తాజాగా మళ్లీ పనితీరు ఆధారంగా మంత్రులపై వేటు అనే ప్రచారాలు కూడా వ్యూహాత్మకమేనని, ప్రభుత్వ పెద్దలకు ఏ లెక్కలు క్యాబినెట్ జాబితాను సరి చేయాలనే ఆలోచన వచ్చినా ఎవరో ఒకరిని బలి చేయక తప్పదని చెబుతున్నారు. తాజాగా దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన పేర్లు కూడా ఈ కోవలోనే తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. వారి స్థానంలో తోట త్రిమూర్తులు, మర్రి రాజశేఖర్‌లను క్యాబినెట్‌లోకి తీసుకుంటారని ప్రచారం మొదలైంది.కమ్మ సామాజిక వర్గానికి క్యాబినెట్‌లో ప్రాధాన్యత లేకపోవడం, గోదావరి జిల్లాల్లో కాపుల్ని ప్రభావితం చేయడానికి తోట త్రిమూర్తుల్ని క్యాబినెట్‌లోకి తీసుకున్నా పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పని లేదంటున్నారు. దాడిశెట్టి, చెల్లుబోయినతో పాటు మరొకరి కుర్చీ కిందకు కూడా నీళ్లు వస్తాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ అదృష్టవంతుడు, అదృష్టవంతురాలు ఎవరనేది ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే లోపు బయట వస్తుందంటున్నారు.

# సిక్కోలు వైసీపీలో లుకలుకలు

శ్రీకాకుళం, మార్చి 17, :శ్రీకాకుళం స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించారు. స్థానిక సంస్థలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 776 ఓటర్లు ఉన్నారు. వీరిలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనులో 233 మంది, పాలకొండలో 149 మంది, టెక్కలిలో 161 మంది, పలాస రెవిన్యూ డివిజనులో 209 మంది మొత్తంగా 752 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో వైకాపా అభ్యర్థి నర్తు రామారావుకు 632 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణకు 108 ఓట్లు వచ్చాయి. పదకొండు ఓట్లు చెల్లలేదు. దీంతో వైకాపా అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఫారంను అందచేశారు. వైఎస్ఆర్‌సీపీ ఓట్లు కొన్ని చీలి ఇండిపెండెంట్ అభ్యర్థికి పడ్డాయి. సంఖ్యాపరంగా అధికార వైకాపా అభ్యర్థి విజయం సాధించినప్పటికీ ఆ పార్టీకి మాత్రం ఇదే నైతిక ఓటమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సామాజికవర్గం కోణంలో బరిలో నిలిచిన ఆనెపు రామకృష్ణకు తెలుగుదేశం మద్దతు ప్రకటించినా ఆ పార్టీ ఓట్లు పూర్తి స్థాయిలో ఆయనకు బదిలీ కాలేదు. తమ స్థానిక రాజకీయ ప్రయోజనాలకోసం ఇండిపెండెంట్కు చివర్లో హ్యాండిచ్చారు. ఆమదాలవలస వంటి పలు నియోజకవర్గాల టీడీపీ స్థానిక ప్రతినిధులతో పాటు ఎక్స్ ఆఫీషియో ఓటహక్కు కలిగి ఉన్న



రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, శ్రీకాకుళం ఎంపీ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే వంటి వారు కూడా ఓటింగ్ కు గైర్హాజరయ్యారు. తెలుగుదేశానికి ఉన్న 86 ఓట్లలో ఇవన్నీ తీసేస్తే స్వతంత్ర అభ్యర్థికి ఆ 86 కంటే ఇంకా తక్కువే ఓట్లు పడాలి. కానీ 108 ఓట్లు వచ్చాయంటే అవన్నీ కచ్చితంగా అధికార వైకాపాకు చెందినవేనని అంటున్నారు. తెలుగుదేశం శిబిరం లెక్కల ప్రకారం ఎచ్చెర్లలో వంద శాతం, పాతపట్నం పాక్షికంగా, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన టీడీపీ నేతలు ఓటేయడం ద్వారా ఇండిపెండెంట్ అభ్యర్థికి 108 పోలయ్యా యని భావిస్తున్నారు. ఎచ్చెర్లలో కళా వెంకటరావు తనయుడు రామ్మల్లిక్ నాయుడు తమ ఎంపీటీసీలను దగ్గరుండి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓట్లు వేయించారు. పాతపట్నంలో కలమట రమణ తనయుడు సాగర్ కూడా ఇదే పని చేశారు. పలాస-కాశీబుగ్గ మున్సి పాలిటీలో వజ్జ బాబూరావు నేతృత్వంలో టీడీపీ కౌన్సిలర్లు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసినట్లు భావిస్తున్నారు. ఇవి పోను కాపు సామాజికవర్గం నేతలు అధిక శాతం ఉన్నచోట వైకాపా స్థానిక నేతలు కూడా ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓటేసినట్లు సమాచారం. వాస్తవానికి ఇండిపెండెంట్గా ఆనెపు రామకృష్ణ బరిలో దిగినప్పుడు అధికార పార్టీ నుంచి దాదాపు కోటి రూపాయల వరకు ఆఫర్ వచ్చింది. నామినేషన్ విత్ డ్రా చేసుకుంటే తమ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందన్న ఆశతో న్న అధికార పార్టీ నేతలు కాపు నాయకులతో పెద్ద ఎత్తున రాయబారాలు నడిపారు. కానీ ఆనెపు రామకృష్ణ తలొగ్గలేదు. పైగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడే స్వయంగా ఫోన్ చేసి తమ మద్దతు ఉంటుందని రామకృష్ణకు భరోసా ఇచ్చారు. తెలుగు దేశం సీనియర్ల అంచనా ప్రకారం ఆనెపు రామకృష్ణకు పడిన 108 ఓట్లలో అధిక శాతం వైకాపా నుంచి వచ్చినవే. ఆమదాల వలస నియోజకవర్గ టీడీపీ ఎంపీటీసీలను పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవి దూరంగా ఉంచారు. దీంతో వారెవరూ పోలింగ్ బూత్ల ఛాయలకే వెళ్లలేదు. వారే ఓటేస్తే ఇండిపెండెంట్ అభ్యర్థికి మరో 16 ఓట్లు ఎక్కువ వచ్చి ఉండేవి. అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అయితే ఏకంగా జిల్లాకు దూరంగా ఉండిపోయారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఓటేశారు తప్ప స్థానిక ఎమ్మెల్సీకి ఉన్న ఓటుహక్కును వినియోగించుకోలేదు తమ్మినేని సీతారాంను వ్యతిరేకించి ఇండిపెండెంట్ అభ్యర్థి ఆనెపు రామకృష్ణ తెలుగుదేశం కోసం పని చేస్తుంటే.. అదే తమ్మినేని సీతారాము "ప్రత్యర్థిగా ఉన్న కూన రవికుమార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నహకరించకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయో తెలుసుకోవాలని చంద్రబాబుకు లేఖ రాయాలని జిల్లా నేతలు భావిస్తున్నారు. తెలుగుదేశం ఓట్లు పోనూ మిగిలినవి నర్తు రామారావుకు పడాల్సి ఉండగా, తిరిగి వైకాపా ఓట్లే ఇండిపెండెంట్ అభ్యర్థికి పడటంపై ఇప్పుడు వైకాపాలోనూ అంతర్మథనం సాగుతోంది. మెజార్టీ ఓట్లు నర్తు రామారావుకే పడినప్పటికీ వైకాపా ఓట్లలో కొన్ని ఇండిపెండెంట్ అభ్యర్థికి పడటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. నర్తు రామారావు గెలుపు సాధారణమే అయినప్పటికీ అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా, ఆఫర్ను తిరస్కరించి మరీ అధికార పార్టీ ఓటును కొంతవరకు చీల్చగలిగిన ఇండిపెండెంట్ అభ్యర్థిదే నైతిక విజయమన్న చర్చ జరుగుతోంది.

## టీడీపీలోకి కోటంరెడ్డి సోదరుడు



నెల్లూరు, మార్చి 17, : వైఎస్ఆర్‌సీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరనున్నారు. ఈ నెల 24వ తేదీన ఆయన చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరనున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలి వరకూ ఆయన వైఎస్ఆర్‌సీపీ సేవాదళ్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే మూడు రోజుల కిందట ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చే?సతూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీధర్ రెడ్డిని పక్కన పెట్టాలని నిర్ణయించుకున్న తర్వాత గిరిధర్‌ను ప్రోత్సహించాలని వైసీపీ అధిష్టానం అనుకుందని ప్రచారం జరిగింది. అయి తే గిరిధర్ రెడ్డి సోదరుడితో పాటే ఉండటంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే శ్రీధర్ రెడ్డిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే ఆయన నేరుగా టీడీపీలో చేరే అవకాశం ఉండేది. ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యే కాబట్టి ఆయన పార్టీ మారితే అనర్హతా వేటు వేస్తారు. సస్పెండ్ చేస్తే ఆ సమస్య ఉండదు. గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కాదు కాబట్టి ఆయన టీడీపీలో చేరడానికి ఏ సమస్యా ఉండదు. అందుకే ముందు జాగ్రత్తగా గిరిధర్ రెడ్డిని టీడీపీలో చేరుస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీలో చేరిన టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు నలుగురు ఇదే ఫాలో అయ్యారు. వారి కుటుంబసభ్యులకు వైఎస్ఆర్‌సీపీ కండువా కప్పించారు కానీ.. తాము మాత్రం అధికారికంగా పార్టీలో చేరలేదు. కానీ వారి నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితునిగా పేరు పొందిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదన్న కారణంగా అసంతృప్తి కి గురయ్యారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 4 ఏళ్ళు సమస్యల పరిష్కారం కోసం తిరిగి తిరిగి విసిగిపోయే గళం వినిపిస్తున్నానని.. మైకు ఇచ్చే వరకూ అసెంబ్లీలో మైక్ అడుగుతూనే ఉంటానని స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. దీంతో ఆయనను ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. వైసీపీకి దూరం జరిగినప్పుడే 2024 ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇదే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని కోటంరెడ్డి ప్రకటించారు. అయితే ఆయన ఇప్పటికీ అధికారికంగా చేరలేదు. ఆ పార్టీ నేతలను కలవలేదు. కానీ నెల్లూరు సమస్యలపై మాత్రం పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తర్వాత కూడా ధర్నాలకు ప్లాన్ చేసుకుంటున్నారు.

## పెద్దాపురంలో తాంబూలాలు ఇచ్చేశారా...?

కాకినాడ, మార్చి 17, : ఏపీలో ఎన్నికలకు ఏడాదికి ముందే వైసీపీ, టీడీపీ అభ్యర్థులకు క్లారిటీ ఇచ్చిన నియోజకవర్గం. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప. ఆయన టీడీపీ నేత. అధికారపార్టీ వైసీపీకి పెద్దాపురం ఇంఛార్జ్‌గా ఉన్నారు దవులూరి దొరబాబు. ఇద్దరూ ఒకే సామాజికవర్గం. సొంత సెగ్మెంట్ కాకపోయినా.. టీడీపీ అధిష్ఠానం నిర్ణయంతో పెద్దాపురంలో పోటీ చేసి రెండుసార్లు గెలిచారు చినరాజప్ప. ముచ్చటగా మూడోసారి ఆయనే అభ్యర్థి అని ఇటీవలే జిల్లాకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించేశారు. చంద్రబాబు అలా అన్నారో లేదో ఆ ప్రకటనకు అంతే స్థాయిలో వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. ఇప్పుడు వైసీపీ ఇంఛార్జ్ దొరబాబు వంతు వచ్చింది. దీంతో అభ్యర్థుల విషయంలో క్లారిటీ వచ్చినా పెద్దాపురం రానున్న రోజుల్లో పెద్ద పంచాయితీకే వేదిక అవుతుందని అనుకుంటున్నారు.చినరాజప్పను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన రెండు వారాల వ్యవధిలోనే వైసీపీ నుంచి కూడా ఆ పార్టీ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్‌రెడ్డి ఓ ప్రకటన చేశారు. పెద్దాపురం అభ్యర్థి విషయంలో సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న పేర్లు కరెక్ట్ కాదని.. ఇక్కడ అధికారపార్టీ నుంచి పోటీ చేసేది ఇంఛార్జ్ దొరబాబేనని మిథున్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి తోట వాణి పోటీ చేసి ఓడిపోయారు. ఆమె భర్త మాజీ మంత్రి తోట నరసింహం. తోట దంపతుల్లో ఎవరో ఒకరు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని అనుకున్నా.. మొన్నటి ఓటమి తర్వాత సైలెంట్ అయ్యారు. దాంతో అమెరికా నుంచి వచ్చిన దొరబాబుకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. 2009లోనే పీఆర్పీ, 2014లో టీడీపీ టికెట్ కోసం ప్రయత్నించి.. చివరకు 2019లో వైసీపీలో చేరారు దొరబాబు. అప్పుడు కూడా టికెట్ ఆశించినా వైసీపీలో వర్కవుట్ కాలేదు.వైసీపీ నుంచి దొరబాబుతోపాటు మరికొందరి పేర్లు చర్చల్లోకి వచ్చాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేదా ఆయన కుమారుడు.. వీరిద్దరూ కాకపోతే 2014లో పోటీ చేసిన తోట సుబ్బారావు నాయుడు రేస్‌లో ఉండొచ్చని ప్రచారం సాగింది. ఇప్పుడు ఎంపీ మిథున్‌రెడ్డి ప్రకటనతో టికెట్ ఆశించిన నేతలు దొరబాబుకు ఎన్నికల్లో సహకరిస్తారా? తోట దంపతులు మళ్లీ యాక్టివ్ అయితే.. వారి విషయంలో పార్టీ ఏం చేస్తుంది అనేది ప్రశ్నలుగా ఉన్నాయి. టీడీపీలో చినరాజప్ప పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. ఆయన అభ్యర్థిత్వాన్ని పెద్దాపురంలో టీడీపీలోని గుణ్ణం చంద్రమౌళి, బొడ్డు వెంకటరమణ చౌదిరి వ్యతిరేకిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు ఎదుటే చినరాజప్ప వద్దని నినాదలు చేసింది వీళ్ల వర్గానికి చెందిన వారేనని చెబుతున్నారు. మొత్తానికి రెండు ప్రధాన పార్టీల శిబిరాల్లో పైకి చెప్పకపోయినా ఓ విధమైన అలజడి మొదలైంది. తమనే అభ్యర్థులుగా ప్రకటించడంతో చిన రాజప్ప, దొరబాబు సంతోషంగా ఉన్నా.. ఆశావహులు.. అసంతృప్త నేతలు ఏం చేస్తారనేది ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

## ఏపీ అసెంబ్లీ లో కొనసాగుతోన్న సస్పెన్షన్ల పర్వం

అమరావతి మార్చ్ 17 :ఏపీ అసెంబ్లీ లో సస్పెన్షన్ల పర్వం కొనసాగుతోంది. శాసనసభ సమావేశాలు ప్రారంభం అయిన దగ్గర నుంచి టీడీపీ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేస్తూనే వస్తున్నారు. శుక్రవారం కూడా టీడీపీ ఎమ్మెల్యేలను స్పీకర్ తమ్మినేని సీతారాం సస్పెండ్ చేశారు. ఒక్కరోజు సభ నుంచి సస్పెండ్ చేశారు. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని టీడీపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. బడ్జెట్‌పై మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఈమేరకు స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లి ఆందోళన చేశారు. దీంతో 10 మంది టీడీపీ ఎమ్మెల్యేలను ఒక్కరోజు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. బెందాళం అశోక్, అచ్చెన్నాయుడు, గణబాబు, రామకృష్ణబాబు, రామరాజు, బాల వీరాంజనేయస్వామి, గద్దె రామ్మోహన్, ఏలూరి సాంబశివరావు, ఆదిరెడ్డి భవానీ, చిన్నరాజప్పను సభ నుంచి సస్పెండ్ చేశారు.కాగాప్రతిపక్ష సభ్యులకు సభలో కుర్చునే ఓపిక లేదంటూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ఇంటర్ పరీక్షల తీరు తెన్నులను పరిశీలించిన ఎస్సై పురుషోత్తమ రెడ్డి

తిరుపతి :జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల తీరుతెన్నులను శుక్రవారం స్థానిక ఎస్సై పురుషోత్తం రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్తో కలిసి విద్యార్థులు రాస్తున్న ఇంటర్ పరీక్షలను పరిశీలించడం జరిగింది.దీంతోపాటు బయట వ్యక్తుల ప్రమేయాలు వంటివి ఉన్నాయి అంటూ పోలీస్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి మాస్కాపింగ్ ఆస్కారాలు లేకుండా బయట వ్యక్తులు పరీక్ష ప్రాంగణంలోకి రాకుండా నిఘా ఉంచాలని ఎస్సై పురుషోత్తం రెడ్డి పోలీస్ సిబ్బందికి సూచించారు

# జగనన్నకు చెబుదాం!

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన పిర్యాదుల పరిష్కారం,కార్యక్రమాన్ని చేపట్టిన కలెక్టర్ హిమాన్షు శుక్లా**



అమలాపురం మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి. :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా విచారించి అర్జీదారులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపుతూ ఎండార్స్మెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా శుక్రవారం ఆయన ఫిబ్రవరి 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు రాజోలు మండల స్పందన కార్యక్రమానికి అందిన పరిష్కార సరళి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ప్రత్యామ్నాయంగా ఈనెల 23 నుండి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్నదని రాబోయే రోజులలో అర్జీలపై మరింత దృష్టి సారించి పరిష్కరించాల్సి ఉంటుం దని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో నిపుణులతో స్పందన గ్రీవెన్స్ పరిష్కార సరళిని పర్య వేక్షించడం జరుగుతుందని వారు ప్రతి సమస్యను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించిందీ లేనిది అధికారులు ఇచ్చిన ఎండార్స్మెంట్ ద్వారా పర్యవేక్షిస్తారని లేదా నేరుగా అర్జీదారులతో సంప్రదించి పరిష్కార సరళిని అంచనా వేసి సంతృప్తి కరంగా లేని పక్షంలో రీఓపెనుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. కావున అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కార సరళి ఉండేటట్లు చర్యలు బలో పేతం చేయాలన్నారు. అర్జీ విచారణ సమయంలో విచారణ అధికారుల తో కూడిన క్షేత్రస్థాయి ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.

## ఐ జె యు 10వ ప్లీనరీ సమావేశాలను ప్రారంభించిన ఛత్తీస్గఢ్ సి.ఎం






ఛత్తీస్గఢ్ రాష్ట్రం రాయ్ పూర్ లోని పంజాబ్ కేసరి భవన్ నందు రెండు రోజుల పాటు జరుగుతున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ 10వ ప్లీనరీ సమావేశాలలో భాగంగా శుక్రవారం విచ్చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బదేల్ని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ పి.ఢిల్లీ బాబురెడ్డి శాలువాతో సత్కరించినారు.అనంతరం దేశ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్ర జర్నలిస్టుల సమస్యలను గూర్చి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమం లో దేశం నలుమూలల నుంచి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు మరియు జర్నలిస్ట్ లు విచ్చేసినారు. ఆంధ్రప్రదేశ్ నుండి హాజరయిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఢిల్లీ బాబు రెడ్డి, వై.యస్.రాజేశ్వరరావు కృష్ణాజిల్లా, వల్లూరు ప్రసాద్ కుమార్ నెల్లూరు జిల్లా, పి. అప్పాజీ ఎన్టీఆర్ జిల్లా,టీ. జ్యోతి నాయుడు నెల్లూరు జిల్లా, సి.హెచ్ శ్రీనివాస్ గోదావరి జిల్లా, బి. మోహన రావు తిరుపతి జిల్లా, ఐ.వి రామరాజు తూర్పు గోదావరి జిల్లా, వి. రామమూర్తి అనంతపురం జిల్లా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కి మద్దతిచ్చిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు

**ఎంపి డాక్టర్ లక్ష్మణ్**

న్యూఢిల్లీ: కేసీఆర్ సర్కారుకు ఉపాధ్యాయులు చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారని బీజేపీ రాజ్యసభ సభ్యులు , పార్లమెంటరీ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బీఆర్ఎస్, కమ్యూనిస్టుల అసహజ కలయికను తిప్పికొట్టారని, తెలంగాణ సమాజంలో కేసీఆర్ సర్కారుకు వ్యతిరేకతకు ఈ ఫలితాలు నిదర్శనం అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల కేసీఆర్ సర్కారు నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయని కనుమరుగవుతోన్న కమ్యూనిస్టులు ఉనికి కోసం కేసీఆర్ కు మద్దతునిచ్చి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయారని, కమ్యూనిస్టు లను తెలంగాణ సమాజం వెలేసిందన్నారు. 317 ఊా తో పాటు ఉపాధ్యాయుల ను కేసీఆర్ సర్కారు రాచి రంపాన పెట్టిందని దుయ్యబట్టారు. తెలంగాణ సమాజం కేసీఆర్ సర్కారును కూల్చడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ఫలితాలు అందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ పోరాటాలు కొనసాగుతాయని , నిరంకుశ కేసీఆర్ సర్కారును కూల్చి మోడీ గారి నేతృత్వంలో డబల్ ఇంజిన్ సర్కారు తీసుకురావడం ఖాయమని డాక్టర్ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రమాద భరితంగా మారిన ఇరుకువంతెన



గోకవరం ప్రజా పాలన మార్చ్ 17 ప్రమాద భరితంగా మారిన ఇరుకు వంతెన వల్ల వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం నుండి కోరుకొండ వరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం రోడ్డు విస్తరణ చేపట్టింది ఈ విస్తరణలో భాగంగా 15 అడుగుల ఉన్న ఈ రోడ్డును 30 అడుగులకు వెడల్పు చేయడం జరిగింది గోకవరం నుండి 30 అడుగుల వెడల్పుతో విస్తరణ చేపట్టిన ఆ పనుల్లో భాగంగా గోకవరం చివరలో గంగాలమ్మ గుడి వద్ద ఉన్న కలవర్టును విస్తరించకుండా మామూలుగా రోడ్డు వేసి ఉన్నారు రోడ్డు వెడల్పు 30 అడుగులు చేయడంతో అతివేగంగా వస్తున్న వాహనాలు ఈ కల్వర్టు దగ్గరికి వచ్చేసరికి రోడ్డు వెడల్పు అడుగులు పరిమితం కావడంతో వేగంగా వస్తున్న వాహనాలు ఈ వంతెనని ఢీకొని ప్రమాదాలు గురవుతున్నాయి ఇటీవల కాలంలో శివరాత్రి ముందు ప్రయాణికులతో వస్తున్నాయి ఒక ఆటో కల్వర్టు ఢీకొని ప్రమాదం గురి అయింది అదే విధంగా మోటర్ బైక్ మీద వస్తున్న ఇద్దరు వ్యక్తులు వంతెనను ఢీకొని ప్రమాదానికి గురయ్యారు కలవట్టి వద్ద ఈ విధంగా ప్రమాదాలు జరగడం పట్ల వాహన సాధకులు భయాందోళనకు గురవుతున్నారు ఈ విషయమే వాహన చోటుకులు కలవట్టు వద్ద 30 అడుగుల వెడల్పుకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ విషయ ఆర్ అండ్ బి అధికారులకు సంప్రదించగా ఈరోజు తమ పరిధిలో లేదని హైవే రోడ్డు అధికారులు ఆధీనంలో ఉందని తెలిపారు హైవ రోడ్డు అధికారులు సంప్రదించగా ఎటువంటి సమాధానం చెప్పట్లేదు రోడ్డు విస్తరణ పనులు చేపడతారు సిబ్బందిని ప్రశ్నించగా ఈ వాట్ పనులు తమకు రాలేదని పది అడుగుల రోడ్డు వెడల్పు చేయాలని వచ్చాయని కల్వర్టు వద్ద పది అడుగుల చేపట్టడం జరిగిందన్నారు తమ పది అడుగులతో చెప్పారు కావున ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డు విస్తరణ పనులు 30 అడుగులకు పెంచాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి: డిటిసి యం పురేంద్ర, ఉద్యోగ సంఘాల నాయకులు



విజయవాడ మార్చ్ 17 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక బందర్ రోడ్ లోని డిటిసి కార్యాలయంలో కాకినాడలో జరిగిన ఘటనను ఖండిస్తూ శుక్రవారం నాడు ఉ ద్యో గులు అధికారులు నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరయ్యారు.శుక్రవారం ఉదయం 8 గంటల సమ యంలో కాకినాడలో మోటార్ వాహన తనిఖీ అధికా రి చిన్నారావు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయం లో పెంటా వెంకట కుమార్ అనే వ్యక్తి వాహనంను కూ డా ఆపి తనిఖీ చేసి, కేసు నమోదు చేస్తుండగా,అ వ్య క్తి అతి దారుణంగా కొబ్బరిబోండాలు కొట్టే కత్తితో అతి కిరాతకంగా నరికి వెయ్యడం అత్యంత దారుణంని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారుఈ ఘ టనకు సంబంధించి డీటీసీ యం పురేంద్ర మాట్లా డు తూ ఒకరిని చంపే, దాడి చేసే అధికారం ఎవరిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరినొకరు చంపుకోవడం రాక్షసత్వం అవుతుందని డిటిసి అన్నారు.భవిష్యత్తు లో ఇంకేవరూ ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉ ఒడేవిధంగా కఠిన శిక్షలు అమలు చెయ్యాలని ఆ యన కోరారు.రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన ల్ అధ్యక్షుడు ఎం రాజుబాబు మాట్లాడుతూ విధి ని ర్వహణలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు వారి వారి విధులను నిర్వహించడం జరుగుతుందన్నారు.తనిఖీ చేసే సమయంలో సంబంధిత రికార్డులను చూపే బా ధ్యత వాహనదారులకు ఉందన్నారు. విధి నిర్వహ ణలో భాగంగా ఒకవేళ ఇతరులకు ఇబ్బందులు ఉం టే ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్క రిం చుకోవాలె తప్ప, ఇలాంటి దాడులు చెయ్యడం అ త్యంత దారుణమన్నారు. ఇటువంటి వ్యక్తులపై కఠి న చర్యలు తీసుకోవాలనిఅన్నారుఈ నిరసన కార్య క్రమంలో ఆర్టిఓ ఆర్ జగదీశ్వర్ రాజు, ఇతర అధికా రులు , సిబ్బంది ఎస్. శ్రీనివాస్, కె ఎల్ బాబు, సిహెచ్ శ్రీనివాసరావు అబ్దుల్ సత్తార్, ఆర్ చంద్రకళ, బి జ్యో తి, కె రామచంద్రరాజు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మేడా తోనే ఆంధ్రప్రదేశ్కు అద్భుతమైన భవిష్యత్ అని మరువకండి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ఏ బలహీనతలకు తావులేకుండా గత 36 ఏళ్ల గా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల పక్షాన పోరాడుతున్న నీవే మాకు నిజమైన మా ల్హీరో. నేటికి 25 ఏళ్లుగా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీని స్థాపించి దమ్మున్న నాయకత్వాన్ని మాకు స్ఫూర్తిగా అందించిన నీవే మా హీరో మా కోసం, ప్రజల కోసం ఎన్నో వేధింపులను,అధికారిక దాడులను అక్రమ కేసులను అశాంఘిక శక్తుల బెదిరింపులను తట్టుకుని సామాజిక ఉద్యమ ధీరుడుగా నిలిచిన నీవే మా హీరో. నీ సందేశాలు మీ ధైర్య సాహసాలు , భావితరాలకు కీర్తి కిరీటం వంటివి అందుకే నీవే మా హీరో,మాకు తెలిసి గత మూడు ప్రభుత్వాలు మీకు ఉన్నతమైన హోదా పదవిని మీ వద్దకు తెచ్చిన నాడు పౌర భద్రత లేని సర్కార్ కొలువుల్లోబ్ఇమడ లేను అని తిరస్కరించిన నీవే మా హీరో నేటి గొప్ప గొప్ప సినిమా సెలబ్రిటీస్ , పారిశ్రామిక వేత్తలు ప్రజలకు చెప్పి నమ్మించిన సిద్ధాంతం కోసం స్థిరంగా నిలబడలేని నేటి రాజకీయ సమాజంలో నీవు ఒక తులసి వనం వలే రాణిస్తున్న నీవే మా హీరో,నీ పరిధిలో ఏ ఆడబిడ్డపైన అయినా జరిగే దాడులకు, బెదిరింపులకు ఒక అన్నగా నిలిచి రక్షణగా నిలుస్తున్న నీవే మా హీరో,మాకు తెలిసి ఎందరో వృద్ధ తల్లులకుబిడ్డగా నిలిచి వారికి నీ ఆప్యాయతను పంచుతున్న నీవే మా హీరో.నీ జాతీయ బావాలు, సామాజిక విలువలు,మానవతా స్పృహ చూస్తున్న మాకు బతికితే మేడా లా బ్రతకాలి అని మాకు అని పిస్తున్న నీవే మా హీరో.సూర్య వంశ క్షత్రియుడు వైన నీకు ఏ కోశాన కులం, మతం, ప్రాంతం అనే బలహీనత లేకపోవడం ఈ పుణ్య భూమి అదృష్టంగా భావిస్తున్నాము . అందుకే నీవే మా హీరో.అన్యాయమైపోతున్న నా ఆంధ్రప్రదేశ్ కు నీవు ఒక దీక్షుచివి అన్న అందుకే నీవే మా హీరో ఈ రాష్ట్ర పగ్గాలు ఒక్కరోజు ప్రజలు నీకు అప్పగిస్తారన్నా అప్పుడే నా ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్ అన్నా అందుకే నీవే మా హీరో .

## పేదవారికి అందని ద్రాక్షగా ఉంది.. ఈ రాష్ట్ర బడ్జెట్ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా జగ్గంపేట మర్చి 16: (అఖండ భూమి ) ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఎవరికి లాభం చేకూరుస్తుంది అని పేద ప్రజలు కు అందని ద్రాక్షగా ఉందని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రాష్ట్రబడ్జెట్ రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని ఈ రాష్ట్రం ఇంకా అప్పులతో పెరిగిపోయే విధంగా ఉందని ఈ రాష్ట్రం ఎటువైపు పోతుందో అర్థం కాని పరిస్థితుల్లో ఉందని పూర్తయిన ప్రాజెక్టులకు మళ్ళీ బడ్జెట్లు కేటాయించడం ఏంటని ఇది విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ప్రతి ఏటా ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి బడ్జెట్ లు ప్రవేశ పెట్టడం వలన ప్రజలకు మేలు జరగకపోగా ప్రతి ఒక్కరి పై అప్పులు భారం పడుతుందని ఆయన మండిపడ్డారు.

## కోదండ రామ చంద్ర స్వామి ఆలయ ధ్వజస్తంభ పు నః ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



జుజ్జూరు మార్చ్ 17 ప్రజా పాలన ప్రతినిధిమండల పరిధిలోని నరసింహారావు పాలెం గ్రామంలో శ్రీ కోదం డ రామచంద్ర స్వామి వారి జీవధ్వజ స్తంభ పునః ప్ర తిష్ట మహోత్సవాలలో శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు పాల్గొని శుక్రవారం ప్ర త్యేక పూజలు నిర్వహించారుముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానిక పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు, అనంతరం ఎమ్మెల్యేకి స్వామివా రి శేష వస్త్రంతో సత్కరించినవేదాశ్వీరచనాలు అంద జేశారుఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ అధికారికి కి వినతి పత్రం అందజేసిన కార్మికులు



నందిగామ మార్చ్ 17 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా మున్సి పల్ కార్మికు లు మున్సిపల్ కార్యాలయం వద్దధర్నా నిర్వహిం చా రు జరిగింది అనంతరం మున్సిపల్ అధికారి ప్ర సాద్ కి అర్జీ ఇచ్చారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటి యు మండల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేత నంఉద్యోగాల పర్మినెంట్, సంక్షేమ పథకాలు అ మలు ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ కార్డులు మరియు రి స్క్ అలవెన్స్, డ్రైవర్లకు కనీస వేతనాలు జిపి ఎఫ్ ఎ కౌంట్లు హెల్త్ కార్డులు ప్రమోషన్ డిమాండ్లు పరి ష్క రించాలని2023 మార్చి14నుండి 21 వరకు జ రుగు తున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో కార్మికుల సమ స్యలు చర్చించి కార్మికుల సమస్యలు పరిష్కరిం చాల ని కోరారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ అధ్యక్షులు సలికేటి నరేష్, పుట్ట మాణిక్యం, మాడుగుల నాగరాజు ,ఖమ్మంపాటి రూతమ్మ ,బేబీ, పిచ్చయ్య, నతానేలు ,పుల్లయ్య .త దితరులు కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ ని ప్రశ్నించిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక జనసేన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ గురువారం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బుగ్గాన రాజేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ పై నిప్పులు చెరిగారు. వారి పార్టీ ప్రచారాలకి కరపత్రాలు, గోడపత్రులు ముద్రించుకోడానికి వాళ్ళ పార్టీ నాయకులు ఆర్థికంగా బలపడడానికి ఈ బోగస్, నెంబర్ గేమ్ బడ్జెట్ రూపంలో ప్రయత్నాలు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలుచేస్తున్నారన్నారు.

## రైతాంగ సంక్షేమమే, వైసిపి ప్రభుత్వ లక్ష్యం: చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి




చీరాల, మార్చి 17, ప్రజాపాలన : రైతాంగ సంక్షేమం,వారి శ్రేయస్సే, వైసిపి ప్రభుత్వలక్ష్యమని, రైతులకు ఎటువంటి కష్టం రాకుండా, ముఖ్య మంత్రి జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్హాలు నందు, జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో చీరాల వ్యవసాయ సలహా మం డలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, మేలైన విత్తనాలను రాయితీలపై ఇవ్వటమే కాకుండా, అధిక దిగుబడి వచ్చేలా రైతులు వ్యవ సాయం చేసేందుకు, ప్రభుత్వం అన్నిరకాల చర్యలు చేపట్టటం ప్రశంసనీయమన్నారు.రైతు రుణాలను మాఫీ చేసి, రైతులకు భరోసా అందించ డమే కాకుండా, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల వారికి, ఆదర్శప్రాయం కావటం గర్వకారణం గా ఉందని, ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు.తొలుత చీరాల మండలపరిధిలోని రైతుల సమస్యలను, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.పంటకాలువలలో గుర్రపుడెక్కను తొలగించాలని, సబ్సిడీపై ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు అందజేయాలని, అధికారులను కోరగా, వారు వెంటనే స్పందించి తగినచర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమ ణారెడ్డితో పాటు, బాపట్ల జిల్లావ్యాప్తంగా ఉన్న వ్యవసాయ సలహా మండలిల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో పోలీసుల స్పెషల్ డ్రైవ్

ప్రజాపాలన,గుడ్లవల్లేరు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లో కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా సాధారణ తనిఖీల్లో పత్రాలు లేని 30మందికి ప్రత్యక్ష చలానాలు విధించగా ,మద్యం సేవించి వాహనాలు నడిపిన 7 గురు వ్యక్తులను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 19మందిని కోర్టుకు హాజరు పరుస్తున్నామని గుడ్లవల్లేరు ఎస్ ఐ ఏసేబు తెలిపారు.

## కూరాడ గ్రామ సచివాలయంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్





ప్రజాపాలన,గుడ్లవల్లేరు. మండలంలోని కూరాడ గ్రామ సవాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వారి ఆధార్ లో మార్పుచేర్పులను చేసుకున్నారు. దీనితో పాటు బాల ఆధార్ లు కూడా ఎక్కువగా నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు డి ఎ సిద్దుల.అభినయ్, కూరాడ గ్రామ సచివాలయ కార్యదర్శి ఎస్ కె . కరీమ్, డిఎ కె.కల్యాణి,మహిళా పోలీస్ ఆర్.రాగదుర్గ పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో బ్రాహ్మణపల్లిలో మండల అధికారులు ట్రాన్సిట్ వాక్



రాజుపాలెం ప్రజా పాలన ప్రతినిధి: కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయాన్నే రాజుపాలెం మండల తహసిల్దార్ నళిని, విద్యాశాఖ అధికారి మల్లికార్జున శర్మ, మరియు మండల అధికారులందరూ గ్రామంలో ట్రాన్సిట్ వాక్ నిర్వహించారు, వివరాల్లోకి వెళ్తే కలెక్టర్ ఆదేశం మేరకు ఫ్రైడే మండల స్పెషల్ ఆఫీసర్ ఎక్కడైనా ఒక గ్రామంలో రాత్రిపూట హాస్టల్లో గాని స్కూల్లో గాని స్టే చేసి, తెల్లవారుజామున మండల ఆఫీసర్స్ అందరూ గ్రామంలో ట్రాన్సిట్ వాక్ చేసి ఎస్ డబ్ల్యూ పిసిలను, అంగన్వాడి సెంటర్లు పరిశీలించడం, ప్రెగ్నెంట్ మహిళలు, బాలింతలకు సంబంధించి ఎంత బరువు ఉంది, హెల్త్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం, గ్రామంలో స్కూల్లో డ్రాప్ అవుట్స్ పిల్లలు ఎంతమంది ఉన్నారని తెలుసుకోవడం, ఉంటే వారి పేరెంట్స్ తో మాట్లాడి పిల్లలను బడికి పంపించేలా వారిని మోటివేషన్ చేయడం, గ్రామంలో ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించే విధంగా చేయటం ట్రాన్సిట్ వాక్ ముఖ్య ఉద్దేశం, ఈ సందర్భంగా మండల తహసిల్దార్ నళిని మాట్లాడుతూ గ్రామంలో ముగ్గురు డ్రాప్ అవుట్ విద్యార్థులు ఉన్నారని వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఇద్దరు పిల్ల.

## సీనియర్ టిడిపి నేత మంతెన నీలాద్రిరాజు మృతి



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 17: జగ్గంపేట గ్రామానికి చెందినసీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మంతెన నీలాద్రిరాజు ఈరోజు మృతి చెందారు. ఆయన ఇటీవల మెదడుకు సంబంధించిన శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్దె విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈరోజు అకస్మాత్తుగా సీరియస్ కావడంతో ప్రాణాలు కోల్పోయారు. వారి మృతికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లు సంతాపం తెలియజేశారు మంతెన నీలాద్రిరాజు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని వారన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో గ్రామాభివృద్ధికి "గ్రామోదయం" కార్యక్రమం

## పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 17 (ప్రజా పాలన ప్రతినిధి.,): పల్నాడు జిల్లాలో వినూత్నంగా ప్రారంభిస్తున్న "గ్రామోదయం" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఉదయం వెల్దుర్తి మండలం గొల్లపాళ్ల లో ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరించ తగిన సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పలువురు ఆరోగ్య సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత డాక్టర్లచే ఆరోగ్య పరీక్ష నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు. కిశోర బాలికలలో రక్తహీనతను పరిశీలించే పరీక్షలు చేయించుకోని వారిని గుర్తించి తక్షణమే పరీక్షలు చేయించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం వారి వారి తల్లిదండ్రులు పిల్లలలో రక్తహీనతను తగ్గించే విధంగా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని పాఠశాలకు సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ వారిని ఆదేశించారు. ఎస్సీ కాలనీలో కల్వర్టు వల్ల వాటర్ స్టోరేజ్ పెరిగిపోవడానికి గుర్తించి నివారణ చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుండె మరియు కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ప్రత్యేక వైద్యులతో నరసరావుపేటలో సోమవారం నాడు ఉచితంగా వైద్యం చేయించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా భూమిలేని వారికి ప్రభుత్వ నిబంధన మేరకు 40 రోజులలో భూ పట్టాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జెర్రి వాగు వాటర్ సప్లై స్కీమ్ కింద కొన్ని గ్రామాలకు ఇంకనూ మీరు అందడం లేదని అక్కడి ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మరియు డి ఈ తో చర్చించి అన్ని గ్రామాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వెంరనపెంట హరిజనవాడ గ్రామస్తులు సుమారు వందమంది జిల్లా కలెక్టర్ వారిని కలిసి ఇంకా సర్వే నిర్వహించని భూమి ఉన్నదని దానిని వారికి అందజేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే సర్వే నిర్వహించని 600 ఎకరాలకు సంబంధించి సర్వే మరియు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించేలా సంబంధిత రెవెన్యూ మరియు అడవి శాఖ అధికారులు ఆదేశించి తక్షణమే పట్టాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతమైన బంగారు పెంట లో పర్యటించి మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. అనంతరం నదిలో బోట్ షికార్ నిర్వహించి పరిశీలించారు. బంగారుపెంట, జెండా పెంట అంగన్వాడి సెంటర్లు మరియు పాఠశాలల్లో పర్యటించి తగు సూచనలు సలహాలు అందజేశారు. హ్యాబిటేషన్లో ఉన్నవారికి అందరికీ కమ్యూనిటీ పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. అనంతరం సిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమన్నా ఉన్నాయా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి అద్దయ్య, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది ఇబ్బంది మరియు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసీపీ అరాచకాలకు చెంపపెట్టు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా . నరసరావుపేట. మార్చి 17 (ప్రజా పాలన ప్రతినిధి.,): ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు హవా కొనసాగిస్తున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ముందంజను పురస్కరించుకొని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు,నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ....మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయ దుందుభి మోగిస్తారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. దాదాపు 108 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితాల్లో ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందన్నారు.వైసీపీ నాయకులు డబ్బులు పంచి, 30 వేలకు పైగా దొంగ ఓట్లు వేయించిన వైసిపి అభ్యర్థులు గెలుపులో వెనుకబడిపోయారని ఎద్దేవా చేశారు. 2024 జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పతనానికి ఇది ఆరంభమన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచడానికి రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,కుమ్మెత కోటిరెడ్డి,శాఖమూరి మారుతి,చల్లా సుబ్బారావు,షేక్ నాగుర్,శ్రీకాంత్,గాడిపర్తి సురేష్,గూడూరు శేఖర్,పుచ్చకాయాల బసవేశ్వరరావు,ముచ్చు వీరయ్య,గుండాల సురేష్,సంజీవరావు,రఫీ,గిద్దల వెంకటేశ్వర్లు,పొత్తూరి శ్రీనివాసరావు,కడియం కోటి సుబ్బారావు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. బి

## తెలంగాణ బీఎస్పీ రథసారథి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే విడుదలచేయాలి: బచ్చలకూరపుష్పరాజ్




నందిగామ మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి తెలంగా ణ రాష్ట్ర బీఎస్పీ రథసారథి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అరెస్టు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ బీఎస్పీ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకుల పక్షాన నిలబడి, వారికి జరిగిన అన్యాయా నికి ప్రభుత్వాన్ని నిలదీస్తూ, గ్రూప్1 ప్రిలి మినరీ పరీ క్షను రద్దు చేయాలని చేసిన డిమాండ్ ను ప్రభుత్వం పెడచెవిన పెట్టినది. గత్యంతరం లేని పరిస్థి తులలో తెలంగాణ నిరుద్యోగ యువత యొక్క భవి ష్యత్తును కాపాడడం కోసం ప్రజాస్వామ్య పద్ధతి లో, శాంతియు తంగా ఆమరణ దీక్షకు పూనుకొన్న ప్రవీణ్ కుమార్ ని మరియు అనేకమంది రాష్ట్ర నాయకుల ను మరియు మహిళా నాయకురాళ్లను కూడా భారీ ఎత్తున పోలీ సులు అక్రమంగా నిర్బంధించి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి, డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ని,మరియు ఇతర రాష్ట్ర నాయకులును విడుదల చేయాలనీ, ఆ యన కోరిన విధంగా గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జా మ్స్ రద్దు చేసి, సిట్టింగ్ జడ్జి తో విచారణ చేయించా లని డిమాండ్ చేశారు.

## బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా కాన్షిరాం 89వ జయంతి వేడుకలు



నందిగామ మార్చ్ 17 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని యాదవ బజార్ దగ్గర బహుజన సేవాస మితి కార్యాలయంలో బీఎస్పీ నాయకులు మాజీ ము ఖ్యమంత్రి (యూపీ) కాన్షీరాం 89వ జయంతి వేడు క లు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ చ్చలకూర పుష్పరాజు హాజరై కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారుఈ సందర్భంగా పుష్పరాజు, స్నేహ క్లబ్ జిల్లా గవర్నర్ కె. జడ్. ఎస్ కుమార్, రిటైర్డ్ డిప్యూటీ రిజస్ట్రార్ కోట దేవ దాన్ లు మాట్లాడుతూభారతదేశ సామాజిక వ్యవస్థ లో అక్షరానికి,సంపదకు,అధికారానికి దూరంగా నెట్టివే యబడ్డ ఎస్సీ ఎస్టీ బిసి మత మైనారిటీ వర్గాలను ఏ కం చేయడానికి, బహుజన మహనీయుల సిద్ధాంతా న్ని ప్రజలకు చేరువచేయడానికి,వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రచేపట్టి, ఉద్యోగులను,మేధావులను,విద్యార్థులను,ప్రజలందరిని ఏకం చేసి,దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించి,పేదలకు పాలన పగ్గాలు అందించిన మహోన్నత బహుజన నాయకుడు కాన్షిరాం అనీ,అ యన ఆశించిన కుల రహిత, వర్గ రహిత సమసమా జాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లనీ, అదే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అనీ తెలిపారు ఈ కార్యక్రమాలకు మద్దతు తెలుపుతున్న పసుమర్తి వాసుబాబు, . కరిసే అభిషిక్త్ , డా.ప్రత్తిపాటి శుభాకర్, ప్రదీప్ చంద్ర మొదలైనవారికిబహుజ న సే వాసమితి సభ్యులు దుశ్శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కోట రవీంద్ర నాద్, యరగొర్ల రామా రావు,దాసరి కృష్ణ, జాన్ మత్తయ్య,గడ్డం రవీంద్ర,అశో క్, రాజశేఖర్,కోట తంబి,చరణ్,చందరావు, విద్యార్థి నాయకులు రాహుల్, కృష్ణ, నాగశేషు,గాలేటి చంటి లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలతో వ్యాపారం చేస్తుంది



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 17 (ప్రజా పాలన ప్రతినిధి,,):రాష్ట్రంలోని పేదల బతుకులతో జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యాపారం చేస్తుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు దుయ్యబట్టారు. నరసరావుపేట పట్టణంలోని 25 వ వార్డు పెద్ద చెరువులో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జగన్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలాతో వ్యాపారం చేస్తుందని,సంక్షేమం పేరుతో డబ్బులు ఇవ్వడం పన్నుల పెంపు పేరుతో అధికంగా వసూలు చేస్తూ పేదల రక్తం తాగుతుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సిన ప్రభుత్వం ప్రజల నుంచి అధిక పన్నులు వసూలు చేస్తూ వ్యాపారం చేస్తుందని రాష్ట్రానికి ఇదేం కర్మని డా.చదలవాడ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులు సహజ వనరులను దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశారన్నారు. వైసీపీ నేతలు దోచుకున్న ప్రభుత్వ ఖజానాను పన్నులు పెంచి అమాయకు పేద ప్రజలను నడ్డి విరిచి ప్రభుత్వ ఖజానాను నింపుతున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో రాజ్యమేలుతున్న పేదల వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని,ప్రజాను రంజక పాలనను అందించిన తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమలకొండ గురవయ్య,తిరుమలకొండ నరసింహారావు,శ్రీనివాసరావు,షేక్ సైదా,దేవల్ల అంకమ్మరావు,మాధవ్ రావు,రాధిక,రఘాన్సీ,నగేష్,గుత్తా శ్రీను,హనుమయ్య,నాగరాజు,కొండా తదితరులు పాల్గొన్నారు.

## మోత వెంకట్రావు వర్ధంతి సభను విజయవంతం చేయండి: కర్నాకుల




గోకవరం ప్రజాపాలన మార్చ్ 17: ఏ ఎల్ ఫ్ టీ యు ఉదయ తెలుగు రాష్ట్రాల కార్యదర్శి కామ్రేడ్ మోత వెంకట్రావు 4వ వర్ధంతి జయప్రదం చేయాలని మండలం రంప యర్రంపాలెం లో శుక్రవారం సభ లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ మోత వెంకటరావు కార్మిక హక్కుల కోసం ,కార్మిక చట్టాల కోసం, పేద ప్రజల జీవితాల కోసం తన జీవితాన్ని సైతం తృణప్రాయంగా పార్టీకి అంకితం చేశారని .వెంకట్రావు ఉభయ తెలుగు రాష్ట్రాలో పార్టీని నడిపించడంలో తనదైన స్టైల్ లో పని చేశారని కొనియాడారు . గోకవరం మండలం లో ఎండోమెట్,సీలింగ్ భూముల పై పోరాటం చేసి, అనేక అక్రమ కేసులు,జైలు జీవితం, నిర్భాందాలతో తన జీవితాన్ని గడిపారు. కామ్రేడ్ మోత వెంకటరావు మరణం తీరని లోటని అన్నారు ఈ నెల 21నా రాజమండ్రి విక్రమహాల్లో జరిగే వర్ధంతి సభను కార్మికులు,కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు సురేష్ శ్రీకాంత్ ముసలయ్య రమణ వీర పండు పాల్గొన్నారు

# సినిమాస్పాట్

## ఢిల్లీ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కి గ్రాండ్ వెల్కమ్.!




ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా మావెరిక్ దర్శకుడు శంకర్ తో ఓ సెన్సేషనల్ పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ సినిమాకి ముందు చేసిన పాన్ వరల్డ్ హిట్ "రౌద్రం రణం రుధిరం" గ్రాండ్ సక్సెస్ తో మొన్ననే హిస్టారికల్ ఆస్కార్ అవార్డు అనుకున్నాక చిత్ర యూనిట్ ఒకోకరు ఇండియాకి వస్తుండగా అభిమానులు గ్రాండ్ వెల్కమ్ ని అందిస్తున్నారు. ఇక ఫైనల్ గా అయితే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇండియా లోకి అడుగు పెట్టాడు. మరి ఈ సాయంత్రం అయితే ఇండియా టుడే వారి ఓ ప్రఖ్యాత మీటింగ్ కి గాను చరణ్ హాజరు కావాల్సి ఉండగా తాను మొదటగా ఢిల్లీ లో ఈరోజు ల్యాండ్ అవ్వగా అక్కడ చరణ్ కి భారీ ఆహ్వానం దక్కింది. దీనితో ఇప్పుడు పలు ఫోటోలు మరియు చరణ్ కి ఆహ్వానం అందిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## "కస్టడీ" టీజర్ తో యూనానిమస్ పాజిటివ్ హైప్.!




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి టాలెంటెడ్ మరియు మంచి ఫైనెస్ట్ హీరోస్ లో అక్కినేని నవయువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య కూడా ఒకరు. మరి ఎలాంటి పాత్రలో అయినా కూడా చైతు తనదైన శైలిలో ఇమిడిపోతాడు. మరి అలా తాను లేటెస్ట్ గా చేసిన మొదటి బై లాంగువల్ థ్రిల్లర్ చిత్రమే "కస్టడీ". కోలీవుడ్ దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన ఈ సినిమా నుంచి మేకర్స్ నిన్ననే ఫస్ట్ టీజర్ ని అయితే రిలీజ్ చేశారు. మరి ఈ టీజర్ చూసాక అయితే ఎలాంటి మిక్స్డ్ రెస్పాన్స్ దీనికి రాలేదు. కంప్లీట్ గా పాజిటివ్ రెస్పాన్స్ తో టీజర్ కి యూనానిమస్ టాక్ వచ్చింది. మరి దీనితో అయితే థాంక్ యూ ప్లాప్ తర్వాత చై మంచి హిట్ అందుకునేలా ఉన్నాడని చెప్పొచు. అలాగే మంచి కం బ్యాక్ అయ్యే లక్షణాలు పుష్కలంగా ఈ సినిమాకి ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఇక ఈ మే 12న వచ్చే సినిమా అయితే ఎలా ఉంటుందో చూడాల్సిందే.

## ఇంట్రెస్టింగ్ గా "సార్" డిలీటెడ్ సీన్.!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా సంయుక్త మీనన్ హీరోయిన్ గా టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం సార్/వాథి. మరి ఈ సినిమాతోనే ధనుష్ తన మొదటి టాలీవుడ్ ఎంట్రీ ని అందించగా తాను అయితే అదిరే వెల్కమ్ ని అందుకున్నాడని చెప్పాలి. ఓ నటుడుగా తన సాలిడ్ పెర్ఫామెన్స్ ని ఈ సినిమాలో చూపించడమే కాకుండా సినిమా కంటెంట్ పరంగా కూడా తాను హిట్ అందుకొని అదరగొట్టాడు. మరి మేకర్స్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టిన ఈ సినిమా అయితే ఈరోజు నుంచి ఓటిటి లో కూడా అందుబాటులోకి వచ్చింది. ఇక మరో పక్క మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ డిలీటెడ్ సీన్ ని కూడా రిలీజ్ చేయడం జరిగింది. సినిమా క్లైమాక్స్ లో మరో సీన్ లా అయితే ఇది ఉంది. సినిమా స్టార్టింగ్ లో కనిపించే ముగ్గురు కుర్రాళ్లతో సముద్రఖని త్రిపాఠి ఇన్స్టిట్యూట్ పై ఈ సీన్ కనిపిస్తూ ధనుష్ బాలు పాత్రని ఎలివేట్ చేసేలా పర్ఫెక్ట్ గా ఉంది. సినిమా నిడివి ఎలాగో తక్కువే కాబట్టి ఈ సీన్ కూడా థియేటర్స్ లో ఉంచాల్సింది. మొత్తానికి అయితే ఈ సీన్ ఆకట్టుకునే రకంగా ఉంది.

## ఓటీటీ లో స్ట్రీమింగ్ కి వచ్చేసిన రెండు ఫీల్ గుడ్ చిత్రాలు.!




టాలీవుడ్ సినిమా దగ్గర ఈ ఏడాది ఈ గడిచిన రెండు నెలల వ్యవధి లోనే పలు ఆసక్తికర సినిమాలు వచ్చాయి. ఫ్యామిలి ఆడియెన్స్ ని ఎంతగానో ఆకట్టుకునే విధంగా మన టాలీవుడ్ యంగ్ దర్శకులు తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రాలు రెండు అయితే ఈరోజు నుంచి ఓటీటీ లో అందుబాటులో ఉన్నాయి. మరి ఆ చిత్రాలు ఒకటి కోలీవుడ్ గ్లోబల్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన "సార్" కాగా మరో చిత్రం మన టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ నటించిన "రైటర్ పద్మభూషణ్". ఈ రెండు సినిమాలు కూడా అనుకున్న దాని కన్నా పెద్ద హిట్స్ కాగా నేటి నుంచి అయితే ఈ సినిమాలు ఓటీటీ లో స్ట్రీమింగ్ అవుతున్నాయి. మరి ధనుష్ సినిమా అయితే నెట్ ఫ్లిక్స్ తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో అందుబాటులో ఉండగా ఇక రైటర్ పద్మభూషణ్ చిత్రం జీ 5 చూడవచ్చు. మరి ఫ్యామిలీ తో కలిసి చూడగలిగే ఈ రెండు ఫీల్ గుడ్ చిత్రాలు ఓటీటీ వీక్షకులను ఈ వారాంతంలో తప్పక అలరిస్తాయి.




## మరో క్రేజీ కాంబినేషన్ తో పవర్ స్టార్?

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వరుస పెట్టి పలు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో ఇప్పుడు వినోదయ సీతం రీమేక్ లో పవన్ ఇప్పుడు పాల్గొంటుండగా నెక్స్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ లో పవన్ జాయిన్ కానున్నారు. మరి వీటితో పాటుగా మరిన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు ఓకే చేసి రెడీ గా ఉంచిన పవన్ అయితే మరో క్రేజీ కాంబినేషన్ ని సెట్ చేసినట్టుగా తెలుస్తుంది. మరి ఈ కాంబో అయితే లేటెస్ట్ గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ అయ్యిన చిత్రం "కబ్జ" దర్శకుడు ఆర్ చంద్రు తో అన్నట్టుగా తెలుస్తుంది. ఈ చిత్రానికి మరియు దర్శకునికి అలాగే నటుడు ఉపేంద్ర నటులకి పవన్ ఆల్రెడీ తన బెస్ట్ విషెష్ ని రెండు సార్లు అందించారు. మరి ఇదే పాజిటివ్ మూమెంట్ అయితే ఆర్ చంద్రు తన సినిమాకి పవన్ ని ఒప్పించినట్టే రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు సాధ్యం అవుతుంది అనేది కాలమే నిర్ణయించాలి.

## ఓటిటి లో బ్రేకుల్లేకుండా పరుగులు పెడుతున్న 'పులి మేక'

యువ నటుడు ఆది సాయికుమార్, అందాల నటి లావణ్య త్రిపాఠి తొలిసారిగా ఓటిటి కి ఎంట్రీ ఇచ్చిన వెబ్ సిరీస్ పులి మేక. చక్రవర్తి రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ థ్రిల్లింగ్ యాక్షన్ సస్పెన్స్ సిరీస్ ఇటీవల




ప్రముఖ ఓటిటి మాధ్యమం జీ 5 ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చి తొలి రోజు నుండే మంచి రెస్పాన్స్ అందుకుంది. సుమన్, రాజా చెంబోలు, గోపరాజు రమణ, ముక్కు అవినాష్, స్పందన పల్లి తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ వెబ్ సిరీస్ ని జీ 5 వారితో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ సంస్థ పై కోన వెంకట్, శ్రావ్య కోన నిర్మించారు. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందించిన ఈ సిరీస్ కి ప్రస్తుతం జీ 5 లో మరింత బాగా రెస్పాన్స్ లభిస్తోంది. ఇటీవల 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటేసిన ఈ సిరీస్ తాజాగా ఏకంగా 120 స్ట్రీమింగ్ మినిట్స్ ని క్రాస్ చేసిందని జీ 5 వారు కొద్దిసేపటి క్రితం అఫీషియల్ గా ప్రకటించారు. కాగా తమ సిరీస్ కి ఇంత మంచి ఆదరణ అందిస్తున్నందుకు పులి మేక టీమ్ ప్రేక్షకాభిమానులకి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్తోంది.

## యష్ విషయంలో క్లారిటీ ఇచ్చిన శ్రీనిధి శెట్టి.!



కన్నడ సినిమా దగ్గర ఉన్న కొన్ని మోస్ట్ లవబుల్ ఆన్ స్క్రీన్ జంటల్లో సెన్సేషనల్ హిట్ "కేజీయఫ్" హిట్ జంట రాకింగ్ స్టార్ యష్ మరియు హీరోయిన్ శ్రీనిధి శెట్టి కూడా ఒకటి. ఈ రెండు సినిమాలతో వీరి జంట మంచి క్రేజ్ ని తెచ్చుకోగా లేటెస్ట్ గా అయితే కొన్ని షాకింగ్ రూమర్స్ శ్రీనిధి శెట్టి మరియు యష్ విషయంలో స్ప్రెడ్ అయ్యింది. ఈ సినిమా చేసే టైం లో యష్ శ్రీనిధి ని ఇబ్బంది పెట్టేవాడిని ఆమె అతనితో వర్క్ చేయడం చాలా అసౌకర్యంగా ఫీల్ అయ్యింది అంటూ కొన్ని షాకింగ్ రూమర్స్ సోషల్ మీడియాలో కొందరు స్ప్రెడ్ చేసే ప్రయత్నం చేశారు. అయితే వీటిపై యష్ ని ట్యాగ్ చేస్తూ శ్రీనిధి శెట్టి వెంటనే స్పందించింది. కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం స్ప్రెడ్ చేయడానికి మాత్రమే వినియోగిస్తున్నారు. నేను మాత్రం నా ప్రేమను సంతోషాన్ని పంచుకోడానికి మాత్రమే వినియోగిస్తానని ఇప్పుడు ఏదైతే తప్పుడు వార్త స్ప్రెడ్ అవుతుందో అందరికీ క్లారిటీ ఇస్తున్నానని కేజీయఫ్ చేస్తున్న సమయంలో మన రాకింగ్ స్టార్ యష్ గారితో వర్క్ చేయడం ఎంతో ఆనందంగా అనిపించింది అని అతనొక జెంటిల్ మెన్, మంచి ఫ్రెండ్ అలాగే ఓ మెంటర్ అంటూ ఆ రూమర్స్ పై శ్రీనిధి శెట్టి ఓ పాజిటివ్ ఎండింగ్ ని అయితే ఇచ్చింది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com